Estd. 1930.

8 పేజీలు అణా:

"Zamin Ryot", Nellore.

A National Kisan Weekly.

R. No. M. 3152.

జమీన్ రైతు

సంపుటం 13
సంచిక 26

శుక్రవారము : నెల్లూరు : 26—6—42

సంపాదకుడు:
నెల్లూరు వెంకట్రామానాయుడు.

యుద్ధపురాణం

టోబ్రూక్ పతనము, ఈజిప్టుయుద్ధ ప్రారంభం, సెబాస్టుపోలులో భీషణసంగ్రామం, ఖర్కోవ్ రంగంలో రష్యా రక్షణశ్రేణులను జర్మనులు భేదించారా?

టోబ్రూక్ పతనం-

ఉత్తరాఫ్రికాయందు లిబియాలో ఉత్తర తీర దుర్గమైన టోబ్రూక్ శత్రువు చేజిక్కింది. దీన్ని 1941 జనవరిలో బ్రిటిషువారాక్రమించారు. గత నవంబరునుండి జర్మన్ సేనాని రోమెల్, దీన్ని తిరిగి పట్టుకోవడానికి తీవ్రయుద్ధం చేస్తున్నాడు. ఈ మహారణహోమంలో ఎంత సైన్యాన్నో, ఎన్ని యుద్ధపరికరాలనో ఆహుతి చేసుకొన్న తర్వాత 8 మాసాలకు జ్యేష్ఠశుద్ధ సప్తమీ ఆదివారమునకు సరియగు 21-6-42 తేదిన టోబ్రుక్ శత్రుహస్తగతమైంది. అనుకోనివిధంగా జరిగినందున మిత్రమండలిసైన్యం షుమారు 25 వేలు, కొన్ని యుద్ధపరికరాలు, కొంత మందుగుండు సామాను, శత్రువుకు చిక్కిందంటున్నారు - చాలా సైన్యం దాటివచ్చిందటగూడా.

టోబ్రుక్ పతనం మిత్రమండలికి తీరనిదెబ్బ. సప్లయిలు అందక ద్రావిడ ప్రాణాయామంమాదిరి ట్రిపోలి రేవు నుండి భూప్రదక్షిణంచేసి మహాకష్టాలమీద తెచ్చుకుంటున్న సరఫరాలు, నేరుగా నౌకల్లో ఇటలీనుండి టోబ్రుక్ దుర్గానికి చేరవేసుకొని ఈజిప్టుమీద దాడికి సన్నాహపడడానికిమార్గమేర్పడింది. జర్మనీ వంచిగూడా గ్రీస్, క్రీట్ లమీదుగా టోబ్రుక్ సమీపమార్గమైంది. జర్మన్ వాడిక్రింద నున్న క్రీట్ దీవికి, టోబ్రుక్ కు 200 మైళ్ళకంటే జాస్తిలేదు. ఇటలీ టోబ్రుక్ కున్నూ క్రీట్ దీవి ఒక అంచగా గూడా వుంటుంది. యిప్పుడు రెండుమార్గాల సరఫరాలకు దారేర్పడింది. అమెరికావారు ఉత్తర ఆఫ్రికాలోని ఫ్రెంచివారి దేశాలకు పంపే ఆహారపదార్థాలను పెట్టరాదని తెమ్ముకోవచ్చును, ఇటలీనుండి సముద్రదారిన యుద్ధ పరికరాలు వగైరాలు చేరవేసుకోవచ్చును. కావున టోబ్రుక్ పతనం చిన్నమాట గాదు.

ఈసమస్యమీదనే పార్లమెంటులో చర్చిల్ మంత్రివర్గంమీద అభిశంసన తీర్మానంగూడ లేవతీస్తున్నారు. కాని 8 మాసాలు మహాదారుణమైన ఘట్టాన్ని ఒక అంగుళంగూడా తూర్పుకు జరగకుండాచేసిన బ్రిటిష్ సేనాని ఆకెన్ లెక్ సాహసాన్నిగూడ ఆనుకోకతప్పదు. ఈవిజయంతో జర్మన్ సేనాని రోమెల్ కు ఫీల్డుమార్షల్ బిరుదంగూడా వచ్చింది.

ఇక జర్మన్ సేనాని విజయోన్మాదంతో ఈజిప్టుమీద దండయాత్ర సాగించవచ్చును. వారి ఊహాప్రకారం ఈజిప్టును ఆక్రమించుకొని, సూయజ్, యెర్రసముద్రంగుండా హిందూమహాసముద్రంలోదూరి, కేపు ఆఫ్ గుడ్ హోప్ చుట్టుకొని పర్షియన్ అఖాతంద్వారా ఇరాక్, ఇరాన్ మార్గాన రష్యాకు చేరుతున్న అమెరికా సరఫరాలను అడ్డగించవలెనని, ఈజిప్టునుండి ఉత్తరంగా ఈ ప్రక్కనుండి రోమల్ సేనానీ రష్యా ఖర్కోవ్ రంగంనుండి తూర్పుసాగి రష్టావును పట్టుకొని, కాకసస్ ప్రవేశించి ఇరాన్, ఇరాక్ ద్వారా ఆప్రక్కనుండి జర్మన్ వాన్ బాక్ సేనానీ, చేతులుకలిపేట్టు కత్తెరవ్యూహం సాగించాలని జర్మన్ వూహాగావుంటుంది. కాని ఇప్పుడు రోమెల్ సేనాని ఈజిప్టు పడమర సరిహద్దుచేరగానే ఈజిప్టు అంతా పట్టుకొని, సూయజ్ ఆధిపత్యం లభ్యపరచుకొన్నట్టా?

హాల్ఫియా, సోలం మున్నగు బ్రిటిషుకు బలకరాలగు దుర్గాలున్నవి. అక్కడే తీవ్రయుద్ధం జరగబోతున్నది. ఈజిప్టుకు ఇండియానుంచి, బ్రిటన్, అమెరికాలనుంచి, సూయజ్ గుండా కావలసినంత సైన్య సరఫరాలు అందే సౌకర్యముంది. కాని కొద్దివ్యవధిమాత్రం కావాలె. వ్యవధి వుంటే మిత్రమండలికి బలం హెచ్చుతుందికాబట్టి, వెంటనే ఈజిప్టుయుద్ధం ప్రారంభిస్తాడు జర్మన్ సేనాని అని విమర్శకులంటున్నారుగాని అప్రక్కగూడా కావలసినంత నష్టమున్నప్పుడు, ఆతనికిమాత్రం చెయ్యి కాలు కూడేసుకోవడానికి కొంతవ్యవధి కావద్దా? ఏదిఏమైనా ఈజిప్టు పరిహద్దు యుద్ధానికి యిరువురు సంసిద్ధంగానే ఉన్నారు.

సెబాస్టుపోల్-

క్రిమియా పడమర రేవుపట్టణమైన సెబాస్టుపోల్ యుద్ధం మహాఘోరంగా, భీషణంగా, భయంకరంగా జరిగింది. జర్మన్, లక్షలాది రుమేనియా సైన్యాన్ని బలిపెట్టిన తర్వాత, కొత్తకొత్త సైన్యాన్ని దింపి యుద్ధపరికరాలను రాసులు రాసులుగాగొల్పియిన తర్వాత కొన్ని రక్షణదుర్గాలను జర్మన్ ఛేదించిందట. ఇక్కడ యింకా 2½ లక్ష జర్మన్ సేన పోరుతున్నట్టు అంచనవేస్తున్నారు. సెబాస్టుపోలు పడిపోయిన తర్వాత జర్మన్, ఈ సైన్యాన్నంతా నల్లసముద్రంద్వారా కాకసస్ కునడుపుతుందని ఒక వూహ. ఐతే గియితే నల్లసముద్రంలో ఉన్న రష్యన్ నావాదళం, చేతులకు గాజులుతొడుక్కొని కూర్చుంటుందా?

ఖర్కోవ్ రంగం-

ఇక్కడ జర్మని 6 లక్షలసైన్యాన్ని, తగిన ఆయుధ పరికరాల్ని పూర్తిగా సేకరించి యున్నది. కాలపు చివరిఘట్టం యింకా కొద్దిగా వున్నది. జూలై 1 తేదినుండి బాగా వేసవికాలం యిక్కడ ప్రారంభమౌతుంది. అందునుండే జర్మను విజృంభణ జూలై 1 నుండి ప్రారంభం కావచ్చు. ఈలోపల సెబాస్టుపోల్ పతనం కావచ్చుననీ, అక్కడ సైన్యం నల్లసముద్రం తూర్పుకేవులనుండికాకసస్ ప్రవేశించవచ్చుననీ, జర్మన్ సేనాని వాన్ బాక్ ఖర్కోవునుండి రాస్టోవ్ మీదుగా కాకస్ ప్రవేశించి మధ్యప్రాచ్యంనుండి అమెరికా సప్లయిలు అరికట్టవచ్చుననీ, జర్మన్ వూహాగావుంది. రష్యాసైన్యాధిపతి టిమోషెంకోగూడా ఇక్కడనుండిఆవఃగుదాటకుండాచేయడానికికావలసినపూర్తిబలంతో కూర్చొనున్నాడు భీమున్నమాదిరిగా. హిట్లరు రెండునెలలుగా "లేస్తే కొరగానుమాట అక్కడపెట్టి పొమ్మన్న" హామెతగా వేసవి యుద్ధబెదిరింపులు చేస్తున్నాడేగాని కథ సాగించడానికి గుండె ఉన్నట్టు కనపడడంలేదు. కేవుడు ధర్మాన అమెరికా, బ్రిటను, సరఫరాలు రష్యాకు నిరాఘాటంగా చేరినవంటే రష్యా, జర్మన్ పీచమణగించి తీరుతుంది.

చైనా రంగం-

జపాన్ కు సమీపంగా మిత్రమండలి తమమీదకు రాగలిగినంత దగ్గరగావున్న చైనా భాగాన్నంతా జపాన్ ఆక్రమించుకున్నది. ఇంకా ముఖ్య రైలుమార్గాలేవీ జపాన్ స్వాధీనం కాలేదు.

చైనాలో హాంగ్ కాంగ్ నుండి శింగపూరుకు-ఇండోచైనా, థాయిల్యాండుల మీదుగా ఒకపెద్ద రైలుమార్గం నిర్మించడానికి జపాన్ సంకల్పిస్తున్నదట.

జపాను, చైనాలో ఒక్కొక్కచోట ఎక్కువమంది సైన్యాన్ని, విమానబలాన్ని చేర్చి ఒక్కుమ్మడి దాడిసాగిస్తున్నది. సరఫరాలు తక్కువున్నా చైనీయులు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు. జపాన్ కు, కొరియాకు (కొరియా-చైనాలో ఒకభాగం-దీన్ని ఇదివరకే జపాన్ స్వాధీనపెట్టుకొని వున్నది.) మధ్యన సముద్రమున్నది. వీటిరెంటిమధ్య సముద్ర జలగర్భంలో సొరంగమార్గం ఏర్పాటు చేశారట. అందువల్ల జపాను సైన్యం ఈసొరంగం గుండా కొరియాకు, కొరియానుండి రైలులో మంచూరియాకు చేరడానికి మంచివసతి ఏర్పడ్డది.

మంచూరియాలో హెచ్చుసైన్యాన్ని జపాన్ చేరుస్తున్నందువల్ల రష్యామీదకు తూర్పు సైబీరియానుండి జపాన్ రెండోరంగం కల్పిస్తుందా అని శంకిస్తున్నారుగాని, చైనాయుద్ధం పూర్తికానిదే జపాన్, రష్యామీదకు పోదు

*

బ్రిటిష్ప్రధాని చర్చిల్ అమెరికాకు వెళ్లి అధ్యక్షుడు రూజువెల్టుతో సంభాషిస్తున్నాడు. హిట్లరుకు రెండోరంగాన్ని కల్పించడాన్ని గూర్చిన్నీ, నౌకానిర్మాణాన్నిగూర్చిన్నీ మాట్లాడుతున్నారని వూహలు.

*

జర్మన్ వాడు యూమన్య సబ్ మెరైన్ల ద్వారా మిత్రమండలి నౌకలను ముంచడం జాస్తిఅయింది. అందుకనే అమెరికా రక్కాముక్కా ఆడకుండా నౌకానిర్మాణం చేయడానికి పూనుకున్నది. ఇక జర్మన్ ఆటలు సాగవు.

*

ఈజిప్టుయుద్ధం ఈపాటికి ప్రారంభమైయుండవచ్చునని లండన్ లోని అధికారులు ఊహిస్తున్నారు. శత్రువు కాళ్లజ్జో పొల్ఫియాలకోటికి పోకుండా వీటికి దక్షిణంగా దాడిసాగించవచ్చునని వూహా.

*

ఖార్కోవురంగమునఒకప్రదేశంలో రష్యన్ రక్షణశ్రేణులను జర్మన్ లు ఛేదించారని రష్యావారి "రెడ్ స్టార్" పత్రికావిలేఖరి అంటున్నాడు.

సుభాసుకు హిట్లరిచ్చిన బిరుదు.

సుభాస్ చంద్రబోసుకు హిట్లర్ "ఇండియా ఫ్యూరర్" (జర్మని భాషలో నాయకుడనిఅర్థం) అనే బిరుదం యిచ్చాడట.

"హిజ్ ఎక్సలెన్సీ" బిరుదుతో విశేషాంగ రాయబారి హోదాగూడా సుభాస్ బాబుకు ఇవ్వబడిందట.

జర్మన్ ముఖ్యపట్టణమైన "బెర్లిన్ లో సుభాస్ చంద్రబోసును విదేశ విలేఖరులకు ఎరుకపరచారట. సుభాస్ బాబు నల్లటి యూనీఫారం ధరించాడట".

ఇల్లు విక్రయం

House for Sale.

నెల్లూరు అత్తితోటలో చతుర్వేదుల రామచంద్రయ్యగారి యింటియెదుట కాకాణి చంద్రశేఖరరెడ్డి వగైరాల తాలూకూ యింటిని విక్రయించబడును. కొనదలచినవారు నాతో సంప్రతించవచ్చును.

ముకాం: 170, దండువారివీధి,
24.6.42 నెల్లూరు.

దొడ్లరామిరెడ్డి.

పల్లెలు ★ ★ ★ ★

కావలి తుల - కామాక్షీదేవి:

కావలి తులాభారాన్నిగూర్చి ఒక ప్రేక్షకుడు జమీన్ రైతులో వ్రాసిందిమాహాను.

నిజమిది:-ఆనాటి నాటకంలో సత్యధారిణి కామాక్షీదేవి బాగా నటించింది. వేషము, భాష, అభినయము, గానము, అన్నీ బాగున్నవి. గానం కుకిమధురిమంగాఉండి ప్రేక్షకుల తలలూపించింది. పామపల్లివారు మొదట్లో రెండు టాకీ పాటలు కమ్మగా పాడేటప్పటికి గొంతు చెప్పుబడ్డది. ఇక సుందరమ్మ "వల్లవాడే గొల్లపిల్లవాడే" పాట తెలాంవరితో ప్రజానముద్రం పొంగింది. అవ్వే! ఆమేకపు గాని, గొంతుగాని ఏం బాగుండలేదు. ప్రథమశ్రేణివారికే వినిపించలే. టాకీ పాటలతో కాలక్షేపం చేసిపోయింది. వసంతక ఈదరశర్మ, బాగా నటించాడు.

విమర్శనలంటే అది యదార్థంగావుంటే నాట్యకళకు దోహదంగా వుంటుంది.

—కేసరి వెంకట్రామయ్య,

కొత్త పాళెంమాని

లోగా మానిచంద్రులు లేగుంటపాటియందు మౌనవ్రతసమాప్తి జరిపినవాడు సంకల్పించిన జన్మదినోత్సవం 5-7-42 తేదిన ఇచ్చట జరుపబడును. కార్యక్రమం:- ఉదయం పితృపూజ, భజన, స్వామివారి ఉత్సవం, భిక్ష, వెయ్యిమందికి అన్నదానం. —భక్తుడు.

చింతోపు వెలి.

సాగితే పడమన్నారు, జారితే పడనున్నారు. సరే! సాగింది; కరణంమీద దౌర్జన్యం జాపాడు. పోనీ!

పాపం ఒకరెడ్డిగారి కుమార్తె వివాహ నిశ్చితార్థానికి పెండ్లికొడుకు యిలాకా వారంతా పసుపు కుంకంతో వచ్చారు. అబిద్దను తమకు యివ్వలేదన్న ఈర్ష్యతో వూళ్లో పకరెడ్డిగారు ఇంటింటికి వెళ్లి ఎవ్వర్ని పోకుండా దురాయి వెట్టారు.

మనుష్యుల స్వభావాలు తెలుస్తవిగాని, ఇంత మాత్రంతో పెండ్లి నిల్చిపోతుందా? పెద్దరెడ్డికి భయపడిపోలేదేగాని అందరు ఈఅక్రమానికి ఈసడించుకొన్నవారేగా!

ఇలాటి అనాలోచిత కార్యాలచేతనే గదండి పల్లెల్లో పార్టీలుపేర్పడేది. —పౌరుడు.

నార్తురాజుపాళెం:

పట్టపగలు నైవేద్యంబెట్టి పూజారి ఇంటికెళ్లా ఎండలో దేవళంలో ప్రవేశించి, అమ్మవారి ముక్కర, తాళిబొట్టు, వెండిపద్దానం నగైరాలు అపహరించారు. పోలీసురిపోర్టు అయింది. కొడవలూరు పోలీసులకుగూడ దొంగలనుబట్టే శక్తి ఉన్నదలేదీ ఇప్పుడు ఋజువుకావాలె.

—చుట్టము.

కొడవలూరు మేస్త్రరు:

..రైలు రాబోతున్నది. ఊరు చెమటలుబట్టేటు ..స్టాడులో నెపులుజెగిన పల్లెటూరి పేదప్రజకు. రూపాయిడు చిల్లరలేదని విసిరిపారేసి.. మేస్త్రరు. పాపం! ఆతనికి ..పల్లో లేసట. గడగడ వణికిపొయ్యాడు. అంతట ఆ మొక్కాయి లేదాయి.. మరొక చోక్కా, గిక్కా, చదవంచేద లెక్కా, ఉండే ఒక సాకుమేట్ను వెంటాము. ఆతనువెళ్లి "సార్! కావలి టిక్కెట్టు" అనిరు 5 ల నోటుచేతికిచ్చాడు. వచ్చినట్టు టిక్కెట్టు, కొర్వచిల్లర ఇచ్చాడు మేస్త్రరుగారు. ఆటిక్కెట్టు ఆపేద ప్రయాణీకుడికి ఇచ్చాడు లేండి!

ఆ చొక్కాతొడుక్కున్న పాక్ మెట్ లేక పోతే ఆపేద ప్రయాణీకుడి గతేం గావాలో ఆలోచించండి! —ఒక ప్రయాణీకుడు.

ఇందుకూరుపేట దేవాలయం:

ఈశ్వరాలయానికి సంప్రోక్షణ, తలంబ్రాల మంటప నిర్మాణం, నాకర్లశేశాలు, అన్ని విషయాల్లో చక్కగా నడుస్తున్నది. ఈమాటుగూడ యర్రంరెడ్డి కోదండరామిరెడ్డిగారికే ట్రస్టీగా వుంచితే బాగుంటుందని ఈశ్వరుడు, ఆయనభార్య పార్వతమ్మగార్ల కోర్కె. తర్వాత మీయిష్టం.

—పౌరుడు.

గజ్జలగుంట - సవరణ:

గూడూరు ఇలాకా గజ్జలగుంట మైక్ వద్ద మంచినీళ్లవిషయం గతవారంలో ప్రకటించబడ్డది. శిద్దారెడ్డివారంటే శిద్దారెడ్డి వెంకటసుబ్బారెడ్డి, శిద్దారెడ్డి రంగారెడ్డి గార్లకు సంబంధించిందికాదు. వేమారెడ్డి రంగారెడ్డిఅనే వారుకనామధేయం గల, శిద్దారెడ్డి రంగారెడ్డి గారికి సంబంధించినది ఆమైక్. తెలిసిందా! —పౌరుడు.

కలువాయి గలాటా:

పాదేళ్లకింది వుండే పల్లెటూళ్లల్లోగూడ హిందూమహమ్మదీయ గలాటా సాగవలసిందేనా జిన్నాసాహెబ్ గారూ:

ముస్లిములు, హిందువులు, తమ కుప్పలను వక చోటనే వేశారు. ప్రమాదవశాత్తు 4 తేది నిప్పంటుకొని కాలింది. ఇరుపక్షాలకు 2 వేలు నష్టం. ఆసందర్భంలో హిందువులు మహమ్మదీయులను కొట్టారని, పోలీసు విచారణ—

పల్లెటూళ్లనే దూదిరాశిలోగూడా ఈనిప్పు కణికలు బడితే ఎంత ప్రమాదమో చూడండి!

—ఒకడు.

లేబూరు:

కోపమెపుడు చెడ్డగూర్చును జగతిలో
శాంతి మెపుడు సర్వసుఖగూర్చు
కాన కోపమిపుడె కడదోల్చివేయరా,
విశ్వదాభిరామ! వినర వేమ!

—పౌరుడు.

కందుకూరు పెండ్లి:

కాకుమాని వీరబ్రహ్మేంద్ర శెట్టిగారు ఈమధ్య ఒక వైశ్యబాలికను పునర్వివాహం దేవేంద్ర వైభవంతో చేశాడు. —ఒకడు.

వేగూరుసహమ్మ అంతం:

శ్రీ పొన్నలూరు గమణారెడ్డిగారు తప్పతక్కువ అండము సేద్యగాండ్లను తీసుకున్నారు, ఇద్దరు జీతం, 8 రూ॥ పెట్టబడి, మార్తైకు దినముంత 5 రూ॥ పెట్టుబడి, కాల్వలోని కూలీలు పామకు పేట్టు, చెర్లోపజమ్మ. .. హాలుగోపకు జీవలకు యిచ్చేట్టు, .. యేర్పాట్లు.

సమ్మెకాలంలో జైలుకుపోయిన కూలీలు 120 మంది; ఇందులో 5 గురు స్త్రీలు. జాల్మావాలు మూడు వెయ్యి. మొత్తంమీద కూలీలమీద కేసులు 12, డిఫెన్సు ఆఫ్టకేసు ఒకటి పెట్టారు. సమ్మెకాలంలో 25 రాట్నాలకు గాంధిజన్మదినోత్సవనిధి నుండి రు 75 లు పట్టాభిపంపినాడు. సుమారు 500 కుటుంబాలు సమ్మెలోచేరినవి.

లేమల్లో విన్నెలకంటి రాఘవయ్య, దుంగుటూరు విశ్వనాధరావు, అన్నదాత ఆదెయ్య, పెంచెర్ల సుబ్బారావు, కూరపాటి రామచంద్రారెడ్డిగారు మున్నగువారిప్లు ఉచితంగా పనిచేశారు. —కూలీ.

కొప్పూర్వరు పరీక్షలు:

ఆంధ్ర రాష్ట్రీయ ఆర్థిక, (గ్రామ) విజ్ఞాన వ్యాపక పరీక్షక మండలి" వారు జరుపు "రాష్ట్రీయ ఆర్థిక విజ్ఞానదీర్ఘ' పరీక్షలు జూలై 31 వరకు పొడిగించబడినవి.

—కార్యదర్శి-ఆప్పారావు.

వెంకటగిరి పోలీసు:

దేశభక్త పీరన్నమరణం:— బంగారుపేట వాస్తవ్యుడున్నూ, కాంగ్రెస్ - రైతు సేవకుడున్నూ అయిన కిన్న పీరన్నగారు 17 తేది దినమరణించిరి. 30 ఏండ్లకే ఆకాలమృత్యువు వాతబడిరి. వీరి ఆత్మకు శాంతి కలుగుగాక.

•

పోలీసు చర్యలు:- మంత్రిపాని - సబ్ ఇన్ స్పెక్టరుగార్ల విచారణ పర్యవసానం యింకా తేలలేదు.

తర్వాత కాలేవాళనే మల్యాదమ్మని స్టేషన్ లో కొట్టారని కాంగ్రెసు ప్రెసిడెంటు సబ్ కలెక్టరుగారికి తెలుపుకొనగా వారువచ్చి డిపార్టుమెంటల్ విచారణకు పంపారు. అసిస్టెంటు సూపరెంటు వచ్చిగూడా విచారణ జరపలేదు. సర్కిల్ విచారిస్తారని చెప్పారు. ఇప్పటికేమీ లేదు.

పంచాయతీబోర్డు స్వీపర్ను కొట్టినారన్న విషయం, వారు వారు సరుకుసన్నట్టుంది. యిదే జగన్నాథశాస్త్రి ప్రెసిడెంటుకాలంలో జరిగితే బోర్డు ఆత్మగౌరవం నిలబెట్టారు.

ఇంకా ఎన్నో విషయాలు జరుగుతున్నవి. ఈలాంటి సందర్భంలో సబ్ ఇన్ స్పెక్టరుగార్ని మార్చి ప్రజల్లోని భయాన్ని తీరుస్తారని పైవారికి ప్రార్థన. —చీర్ల గురునాథం.

కాంగ్రెస్ ప్రెసిడెంటు.

కావలి వినోభా సెంటర్:

పై సెంటర్ వారు యానాదులకు, మస్లిములకు, 25 రాట్నాలను పంచిపెట్టిరి.

చిల్లా పిచ్చయ్యగారు పై సెంటరుకు 30 రాట్నాలను బహూకరించి చరితార్థులైరి. యితర పెద్దలు వీర్ని అనుకరింతురుగాక.

—కమ్మమళ్ల సుబ్బరామయ్య.

జన్నవాడ వివాదాలు:

కాగొల్లుపాట్లో పిచ్చమ్మ పేరుతో రెండువేలు పెట్టి పాఠశాలకు మందిరం కట్టించారంటే అందరు శ్లాఘించారు. జన్నవాడలో పోటీగా మరో పాఠశాలకు శంకుస్థాపన చేస్తున్నాడంటే శివయ్యగారి చర్యను ఎట్లా శ్లాఘిస్తారో చెప్పండి! మరిన్ని దానధర్మములను, దేవాలయాలకల్లి తిరనాళ్లలో పుష్కలమైద్యంతో సమారాధనచేసే అమ్మ జ్ఞిస్థలాన్ని హైకోర్టుదాకా వ్యాజ్యంబడి, నోడినాగూడా ఆసలం వదలకపోయె. ఆలాంటప్పుడు శివయ్యగారి చర్యలను ఎవరు హర్షిస్తారు?

—ఒక భక్తుడు.

పంజమూరు వివాహం:

టీచర్ ఆర్. ఉమామహేశ్వరరావు, మాజీ కాకినాడ స్పెషల్ ఉపాధ్యాయిని హరిదాసి 3 తేదీ కాకినాడ బ్రహ్మమందిరంలో .. గణ వివాహమాడాడు. వధూవరులు ఇక్కడకు వచ్చేశారు. వధూ వరాభ్యాం వరిణాభివంతు, —హితైషి.

—కొరవ 5-వ పేజిలో

House For Sale.


నెల్లూరు ట్రంకురోడ్డులో ప్రస్తుతం ఆంధ్రరంజనిప్రెస్ యుండే యిల్లు, దానికి యిరుప్రక్కల కొట్లు విక్రయించబడును.

వివరములకు:
మాచవోలు వెంకటశేషగిరి,
తిప్పరాజువారి వీధి,
నెల్లూరు:



నమ్మకమయిన నగలవర్తకులు
గుండాల పేరారెడ్డి
చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. కొంచి ఆర్డరుయిస్తే వెంటనే చేసి యివ్వబడును.



ఒకసారి "వెల్ కమ్ బీడి" త్రాగిచూచిన దాని సువాసన, శ్రేష్టత మీకు తెలియగలదు.

TRADE MARK REGISTERED
PROP:- P.P. REDDY.

గాంధి రైస్ స్టోర్సు
అత్తిత్తోట అగ్రహారం, నెల్లూరు.

శ్రేష్టమైన గాంధి మార్కు రిజిష్టరు మైసాదం గ్యారంటీ మెలగోలుకుల బియ్యం మిల్ తేసంపుడు నమ్మకము కల్గీ కొంచి ఒకపర్యాయము వాడి చూడుడు.

పక్షవాతమునకు-

ఎంతకాలంనుంచి ఉన్నా సరే:
ఎంత తీవ్రంగా ఉందినా సరే:
కాళ్లుచేతులు క్షీణించిపోయినా సరే:

ఈమందు వాడిన అమోఘంగా పని చేయును. పక్షవాత రోగులు వెంటనే యీమందును ఉపయోగించి ఈవ్యాధినుండి విముక్తులుగండి.

వారం మందు 3—0—0

డాక్టరు టొమ్మాకేశవులు,
(పక్షవాత స్పెషలిస్టు) వంతి పేట - నెల్లూరు.

నెల్లూరు ఫస్టుగ్రేడ్ కాలేజీ ★

రాజాగారిని, కమిటీవారు అవమాన పరచినారన్నది కల్తీలేని అబద్ధం. కోర్టు రాజీనామా సమయంలో రాజాగారికి 4 సీట్లుమాత్రం యిస్తే చాలునంటే ఆలాయిచ్చారు. అంతేగాని కమిటీ నిర్మాణాదికంలో తమకు జోక్యముండాలన్న ప్రసక్తేలేదు. అందుకు నిదర్శనం - రాజీనామా కోర్టులో దాఖలు చేయుటకుముందు, కమిటీవారు మీటింగుజేసి మున్ముందు కమిటీ నిర్మాణవిషయములో మార్పులు చేయుటకు కమిటీ వారికుండు హక్కుకు భంగం లేకుండా రాజీషరత్తుకు వప్పుకొనవలెను'' అని తీర్మానించియున్నారు. ఈతీర్మానానికి రాజాగారి ప్రతినిధులందరు సమ్మతిని వెలిబుచ్చుచు వారు సమ్మతించినట్టు వ్రాసి మినిట్సులో చేవ్రాలుగూడా చేసియున్నారు.

తర్వాత జరిగిన కమిటీ విధానపు మార్పు నకలు రాజాగారికిగూడా పంపబడింది. తర్వాత మీటింగుల్లోగాని, దర్మిల్లా రాజాగారు కాలేజి సభలో మాట్లాడుతూ ఫస్టుగ్రేడు కాలేజి ప్రశక్తికి తెచ్చినపుడుగాని, తర్వాత స్కీమువారికి పంపినప్పుడుగాని, కమిటీ ప్రథమవిధానమార్పు ప్రకారంఎలెక్షన్ జరిగినప్పుడుగాని, [illegible] ప్రతినిధులవల్లగాని, రాజాగారివల్లగాని ఏయాక్షేపణ రాలేదు. కావున రాజాను అవమాన [illegible] అబద్ధం. ఇంకా కమిటీవారు ఇంటర్వ్యూను కోరితే దాన్నినిరాకరిస్తూ, ఎవరో ఒక ఉద్యోగి ద్వారా వ్రాయించిన వుత్తరంతో కమిటీనే నిజంగా రాజాగారు అవమానించారు.

ప్రవేశము.

తే 2-6-42 దిన "కేసరి" పత్రికలోను, తే 14-6-42 దిన "ఆంధ్రపత్రిక"లోను వి. ఆర్. కాలేజీ కమిటీవిషయాలు వ్రాయబడి ఉన్నాయి. వాటి రెంటిలో చెప్పబడ్డభావం ఒక్కటే. కమిటీవారు, ఫస్టుగ్రేడు కాలేజీగా చేయవాలెనన్న ప్రయత్నంలో, రాజాగారికి అపకారం అవమానం చేసినారని నే,

దోషం ఎవరిదయింది, వర్ణిత నిర్ధారణ చెయ్యాలి. నిజం నిలుకడమీద తేలకమానదు. ఎంత అఘాయిత్యం చేసినప్పటికిన్నీ, తుట్టతుదకు అబద్ధముదానినిజస్వరూపంతో బయటపడితీరుతుంది. వాస్తవపరిస్థితులు ప్రజలందరు తెలుసుకొనుటకే, నిజస్థితివ్రాస్తున్నాను-

మన విద్యాలయము 1920 సంవత్సరమువరకు ఉన్నత పాఠశాలగానే ఉండింది. అప్పట్లో కమిటీలో పదిమంది ఉండినారు. ఇద్దరు ప్రాతవిద్యార్థులవల్ల ఎన్నికలచేత నియమించబడేవారున్నూ, ఇద్దరు ఏలికవారి చిత్తానుసారం పంపబడేవారున్నూ, ఆర్గురు అప్పట్లో ఆములులో ఉండే కమిటీవారిచే ఎన్నుకొనబడేవారున్నూ, అయివున్నారు. కాలేజీగా 1920-వ సంవత్సరంలో మారినప్పుడు, కమిటీ అధ్యర్థుల ఆర్గురసంఖ్యను ఐదుగా తగ్గించి, ప్రిన్సిపాల్ను కమిటీమెంబరుగా ఉండునట్లు విధానం మార్చబడినది.

విధానమార్పు

అప్పటి కమిటీవిధానము చాలా సంవత్సరముల నాటిది కాబట్టి, దానిని మార్చవలెనని ఉద్దేశించి, కమిటీవారు 1926-వ సంవత్సరాన ఉపసంఘం నొకదానిని ఏర్పరిచారు. ఉపసంఘం రిపోర్టు 1927-వ సంవత్సరంలో కమిటీకి పంపబడింది. 1929-వ సంవత్సరంలో కమిటీవారు ఆలోచించారు. రాజాగారి ప్రతినిధుల సమ్మతితోను, ఏకగ్రీవంగా మార్పులు కమిటీవారు చేశారు. ఈమార్పుల ప్రకారం కమిటీ పదిమంది బదులు పండ్రెండుగురుతో కూడిఉండవలసినదిగాను, వీరిలో రాజాగారి నామినీలు యిద్దరుమాత్రమే ఉండవలసినట్లున్నూ, ప్రాతవిద్యార్థుల తరఫున ఇద్దరికి బదులు నలుగురు ప్రతినిధులు ఎన్నుకొన బడవలసినదిగానున్నూ, ప్రిన్సిపాలు అధికారరీత్యా సభ్యుడుగా ఉండవలసినదిగాను, మిగత ఐదుగురు అప్పుడు ఆములులో ఉండేకమిటీవారు కో-ఆప్టు చేయవలసినదిగానున్నూ, ఏర్పాటు కాబడ్డది. ఈమార్పు ప్రకారం, ప్రాతవిద్యార్థుల ప్రతినిధులు నల్గురు, రాజాగారి ప్రతినిధులు ఇద్దరు అయినారు.

కాలేజీ పరిపాలన విధానంలో, ఏలాటి మార్పులు చేయవలెనన్నా, అట్టిమార్పులు చేయుటకు అధికారం కాలేజి కమిటీకి మాత్రమే వుంటున్నది. ఇంకెవ్వరికి లేదు.

రాజాగారు తెలిపారు

1929 వ సంవత్సరంలో చేసిన విధానమార్పులు సొసైటీ రిజిస్ట్రేషన్ ఆక్టుననుసరించి జాయింటు స్టాకు రిజిస్ట్రారువారికిన్నీ, యూనివర్సిటీవారికిన్నీ అప్పుడే పంపబడినవి. ఈమార్పులను రాజాగారి ప్రతినిధులుగాని, రాజాగారుగాని ఎప్పుడూ ఆక్షేపించియుండలేదు.

13 ఏండ్లకా?

ప్రాతవిద్యార్థుల ప్రతినిధులసంఖ్య నాల్గునకు ఎక్కించి, రాజాగారి ప్రతినిధులసంఖ్య రెండుగానే నిల్పివుంచడంలో రాజాగారిని "అవమానించినట్లుల యైనదని రాజాగారు తలంచిరి" అని "ప్రాతవిద్యార్థి" "కేసరి" లో ఏ ఆధారంమీద వ్రాశెనో: అతనే చెప్పాలి. ఈవిధానమార్పు జరిగి 13 సంవత్సరాలయింది. పదకొండు సంవత్సరాలు అములులోవుంది. ఈనాడు యీ "ప్రాతవిద్యార్థి" తప్ప మరెవ్వరు, మరెవ్వరు ఈలాటి ఆక్షేపణ చేసియుండలేదు.

సెకండుగ్రేడు కాలేజీ స్థాపనయిన తొమ్మిది సంవత్సరాల తరువాత కాబడ్డది ఈకమిటీ నిర్మాణమార్పు. ఎప్పుడు ఏలాటి ఆక్షేపణలేకుండా నల్గురు ప్రాతవిద్యార్థుల ప్రతినిధులతోను, ఇద్దరు రాజాగారి ప్రతినిధులతోను 1929 సంవత్సరము నుండి, పదమూడుఏండ్లు యావన్మంది సమ్మతితో 1940 సంవత్సరంవరకు ఈమార్పు విధానం అములుజరిగింది.

ఎన్నికలో నిరాక్షేపణ

ఈకాలములో ఎన్నికలు జరిగినాయి. ప్రాతవిద్యార్థులు నలుగుర్ని ఎన్నుకొన్నారు. రాజాగారు ఇద్దర్ని పంపారు. కథ మామూలుగాజరిగిపోయింది.

ఈసందర్భాలలో, "ప్రాతవిద్యార్థి" "కేసరి"లో "సెకండుగ్రేడు కాలేజీ ఏర్పడినప్పుడు రాజాగారికిన్ని, ప్రాతవిద్యార్థులకును కమిటీలో సమానసభ్యులు వుండవలెనని స్పష్టంగా నిర్ణయించబడి అంగీకరించ బడెననియు" అనేమాటలకు ఆధారమేలేదు.

42 సం॥ మే వరకు ఆక్షేపణలేదు

ప్రాతవిద్యార్థులసంఖ్య రాజాగారి ప్రతినిధుల సంఖ్య సమానంగానుండవలెనని మొదటసారి లైటకెట్టింది. 1942 వ సంవత్సరము మేనెల మూడవవారంలో, అంతకుముందు ఎవ్వరిలలలోను ఈ అభిప్రాయం ఉండలేదు.

కోర్టువ్యాజ్యం

ఇక కోర్టు వ్యాజ్యంసంగతి నిజస్థితి తెలియచేస్తా. ఇది జిల్లాకోర్టులో అసలు నెం 12/1940 రు వ్యాజ్యం. దీనికథ ఇది:—

ప్రస్తుతపు రాజాగారి తాత (తండ్రి తండ్రి) 1894 సంవత్సరంలో రు 15,000 లు, 1898 వ సంవత్సరంలో రు 35,000 లు, కుల్లు రు 50,000 మన సంస్థకు ఎండోమెంటుగా ఇచ్చారు. (దీని వివరాలు మరికొన్ని చివర వివరిస్తా)

స్వంత ధనమా?

ఇప్పటి రాజాగారు 1938 వ సంవత్సరంలో ఈధనం తన స్వంతద్రవ్యంకింద వితుడ్రా చేయడానికిసమకట్టినారు. నెల్లూరు కోఆపరేటివుడిస్ట్రిక్టుబ్యాంకులో డబ్బు ఉండింది. బ్యాంకువారికి తనకుడబ్బు తనకు ఇచ్చి వేయమని దరఖాస్తు పెట్టారు. డబ్బు వారి స్వంతం కాదనిన్నీ, కాలేజీకి సంబంధించిన ఎండోమెంటు అనిన్నీ, రాజాగారు తీసికొనిపోవుటకు హక్కు లేదనిన్నీ కమిటీవారు ఆక్షేపించినారు. ఆక్షేపణ బ్యాంకువారికిన్నీ, రాజాగారికిన్నీ తెలిపారు. తన స్వంతమని రాజాగారు, తమదని కమిటీవారు వివాదపడ్డందున బ్యాంకువారే ఉభయులమీద ఇంటర్ప్లీడరుదావా తెచ్చారు జిల్లాకోర్టులో.

అకారణం కాదు.

అంతేకాని, కేసరిలో ప్రాతవిద్యార్థివ్రాసినట్లు, 1929 వ సంవత్సరములో చేసిన నిర్మాణమార్పును బట్టి ప్రాతవిద్యార్థులకు నాలుగుసీట్లు, రాజాగారికి రెండుసీట్లు యేర్పడినందుకుగా తగాదా యేర్పడ్డట్టున్నూ, ఈ తగాదా కోర్టుదాకా వెళ్లినట్లున్నూ మొదలగు విషయములుఅసత్యము. పిరితాతగారు కాలేజికిఇచ్చిన ద్రవ్యము తనదేనని రాజాగారు చెప్పినందువనే ఆతగాదాయేర్పడ్డది-అందువల్లనే కోర్టుకు ఎక్కింది. మరేమీకాదు.

రాజీ

వ్యాజ్యం కోర్టులో బడిన పిమ్మట, రాజీ మాటలు మాట్లాడినారు. పెద్దమనుష్యులయెదుట మాటలు జరిగాయి. కమిటీ అడ్వకేటు శ్రీ బి. రామస్వామయ్యగారు సమక్షంలో ఉండినారు. రాజాగారి తరఫున వారివకీలు శ్రీ వి. వేదాంతాచారిగారు మాటలు సాగించినారు. కమిటీ మెంబర్లతరఫున ముఖ్యంగా ఎ.సి.రెడ్డిగారు, శ్రీరావు సాహెబు వక్కేటి విశ్వనాథరావుగారు, శ్రీ రేబాల దశరథరామిరెడ్డిగారు, శ్రీ పి. టి. గోపాలాచార్లుగారు మాటలలో పాల్గొన్నారు. రాజీలో జడ్జి హ్యూ కోర గారుకూడా సహాయపడ్డారు.

రాజీలో మాట్లాడిన విచారిసారాంశములు, నాటి పరిష్కారాలుఈక్రిందివిధముగాఉన్నాయి.

పరిష్కారం

(1) సింటిటి వివాదం, రు 50,000 లకు సంబంధించింది. రాజాగారు వారి వాదం వదలుకొని యీద్రవ్యం ట్రస్టుద్రవ్యంగా పరిగణించవలసినట్లున్నూ, దానిని 'విత్డ్రా' చేయుటకు ఎవ్వరికిహక్కు ఉండకుండాఉండవలసినట్లున్నూ, రాజాగారు - వారిసంతతివారు - ట్రస్టీగాఉండవలసినట్లున్నూ, దానిమీద వడ్డీలు కాలేజీ ట్రస్టీగారు అప్పటికప్పుడే అద్రవ్యాన్ని పొందవలసిన కాలేజీకమిట్టీకి ఇచ్చివేయవలసినట్లున్నూ కరిష్కరించారు. అందరు ఒప్పుకున్నారు.

స్థానాలు

(2) రాజాగారి తరఫున వారి వకీలు శ్రీ వేదాంతచారిగారు, కమిటీ సభ్యులసంఖ్య పండ్రెండు స్థానములలో రాజాగారికి నాల్గుస్థానములు ఇచ్చివేయవలసినదిగా కోరినారు. పెద్దమనుష్యులు చెప్పినమీదట, అందరిసమ్మతితో, కమిటీసభ్యుల సంఖ్యను పదునాల్గుగా హెచ్చించవలసినట్లున్నూ, హెచ్చించబడిన రెండుస్థానములు రాజాగారికి ఇచ్చివేయవలసినదిగానున్నూ తీర్మానించబడినది. అనగా రాజాగారికి ఇదివరకటి రెండుస్థానములుగాక, మరి రెండుస్థానములు లభించినవి.

కమిటీకి అధికారం

ఈతీర్మానము కాబడ్డప్పుడు, ఒకవిషయము స్పష్టముగా అందరు ఒప్పుకున్నారు. అది ఏమంటే:- ఇతర ఎన్నికల స్థానములలో యథాప్రకారం నిర్మాణమార్పులు చేసే అధికారంకమిటీవారికి ఉండవలసినదని. నిజానికి రాజీనామాకోర్టులో దాఖలు చేయడానికిముందే, కో-ఆప్టెడు స్థానములు ఐయిదునుండి మూడుకు తగ్గించవలసినట్లును, తగ్గించబడిన రెండుస్థానములు ప్రాతవిద్యార్థుల కివ్వవలసినట్లున్నూ అనుకున్నారు. అప్పుడు శ్రీ వేదాంతచారిగారు, శ్రీ రేబాల దశరథరామిరెడ్డితోను, ఇతరులతోను "రాజాగారికి నాల్గుస్థానములు రావడమే నాకుకావలసింది. మిగత స్థానముల విషయములో ఎట్లుసర్దుకున్నా నా ఆక్షేపణలేదు" అని చెప్పినారు. కాని యిప్పుడు 1942 సం॥రం మే నెలలో కావు అట్లు అనలేదని ఆచారిగారు అంటారు. ఈ అనుకున్న మార్పు రాజీనామాడిక్రీ తర్వాత చేసుకొనవచ్చునని అప్పుడు అనుకున్నారు. ఆప్రకారం జరిగింది.

సమాన మనేగలేదు

శ్రీ వేదాంతాచారిగారు రాజీమాటలప్పుడు రాజాగారికి నాల్గు స్థానము లడిగినారేకాని, ప్రాతవిద్యార్థుల సంఖ్యతోపాటు రాజాగారి ప్రతినిధుల సంఖ్య ఉండవలెనన్న మాటగాని, కో ఆప్టు సభ్యులను, ఎన్నుకొనవలసినవారు, ప్రాతవిద్యార్థి అభ్యర్థులు, రాజాగారి అభ్యర్థులు తప్ప మరితరులు ఉండరాదని గాని, వల్లెత్తుమాటయినా, ఉచ్చరించి వుండలేదు. ఈరెండువిషయములనుగూర్చి యిప్పుడు అంటున్నారే కాని, రాజీమాటలప్పుడు గాని, దరిమిల్లానగాని యిట్టిమాటలు అనియుండలేదు.

రాజీషరత్తులు వ్రాయునప్పుడు, అడ్వొకేటు శ్రీ రామస్వామయ్యగారి సలహాప్రకారం, రాజీప్రకారంఏర్పడే ప్రస్తుతపు కమిటీసంఖ్య వివరించబడవలెనని చెప్పినందుకు, ఆ సంఖ్య వివరించబడినదేగాని, ఏలాటి అంతరార్థములు మనస్సులో దాచిఉంచి ఆ విషయంవ్రాయబడి యుండలేదు.

ముందే తీర్మానం

రాజీనామా కోర్టులో దాఖలు చేయుటకు ముందు కమిటీవారు మీటింగుచేసి, మున్ముందు నిర్మాణములో మార్పులుచేయుటకు కమిటీ వారికుండు హక్కుకు భంగంలేకుండా, రాజీషరత్తులకు ఒప్పుకొనునట్లు తీర్మానించినారు.

(కొరవ 6-వ పేజీలో)

చందాదారులకు

కాళహస్తి తాలూకాకు మా ఏజంటుగా పెనుబల్లి శేషయ్యగారిని పంపుచున్నాము. తమ చందాలు వారి పరంగా యిచ్చి రసీదు తీసుకో వలసిందిగా మనవి. —మేనేజరు.

జమీన్ రైతు

26-6-1942

కంట్రోలు

ప్రభుత్వంకంట్రోలు ఆర్డినెన్సు గత 22 తేదీనుండి అమలులోకి వచ్చింది. ఆహార పదార్థాలు పండించువారిలో వకరో కరి మధ్యతప్ప, యితరులెవ్వరూ 20 మణుగులకుపైన ప్రభుత్వంవారి లై సెన్సు లేనిదే కొనకూడదు, అమ్మ కూడదు, నిల్వచేయకూడదు. అని శాసించారు.

బియ్యము, వడ్లు, మద్రాసురాష్ట్రంనుండి యితర రాష్ట్రాలకు ఎగుమతి చెయ్యాలంటే జూలై 1 తేది నుండి ప్రభుత్వలైసెన్సులేనిదే యెగు మతి చెయ్యకూడదనికూడా ప్రభుత్వ ఉత్తర్వు.

ఈరెండు వుత్తర్వులలోకూడా ధాన్యం క్రయం కంట్రోలుచేయలేదు. కాని 22 తేది నుండి కంట్రోలుఆర్డరు అమలుకు వస్తుందనగానే ధనుకుడి ధాన్యంధరలు తగ్గిపోయినవి.

కావున ప్రభుత్వంవారు ధాన్యం, బియ్యం మీద కనీసపుధర నిర్ణయిస్తే రైతుకు ఉపయోగంగా వుంటుంది.

మరొకటి— రంగాగారు హుడ్ గారికి సూచించినట్లు సెంట్రల్ గవర్నమెంటు సప్లయి డిపార్టుమెంటుకు కావలసిన ధాన్యాన్నంతా మధ్యవర్తులద్వారా గాకుండా ప్రభుత్వమే సరాసరి కొని సప్లయిచేసిన బాగుండునన్న సూచన నష్టి, దీనిమీద పెట్టుబడి పెట్టుటకు ధనం ప్రభుత్వం దగ్గరలేదనిరట. ఈ పెట్టుబడి ఏ ఒక నెలకంటే ఎక్కువకాలంనిల్వవుండదు. రోలింగులో వుంటుంది. పోనీ ప్రభుత్వం డబ్బు పెట్టుబడిపెట్ట డానికి వీల్లేకపోతే జిల్లా కో ఆపరేటివు బ్యాంకులద్వారా కొనేట్టుచేసి, జిల్లాబ్యాంకులకు సెంట్రల్ బ్యాంకునుండిగాని, ఇంపీరియల్ బ్యాంకునుండిగాని కొంత అప్పు ఇప్పించిన చాలును.

ఈనాడిరి వేలాది మధ్యవర్తులు మధ్యలో లాభాలు తినడానికివీల్లేక ఆ లాభం సరాసరి రైతుకే చెందేట్టు చేయవచ్చు. కావున ప్రభుత్వంవారు యీ విషయమై ముఖ్యముగా ఆలోచించవలెను.

హెచ్చు పంట పండించుట

ప్రభుత్వం హెచ్చుపంటలను పండించుటకు ప్రోత్సాహకంగా రైల్వేవారి తాలూకు "లోక్లాను" భూములను శిస్తు మాఫీగా రైతులకు సాగుబడికి యిచ్చేట్టు యేర్పాటు చేసింది. కాని ఆ భూములకు మళ్లా కొంతనిర్ణయించి ఆ మొత్తమును రైల్వేవారికి డిపాజిట్టు చేసేట్టున్నా, భూములను రైల్వేవారికి తిరుగా అప్పగించేట్టు ఏర్పాటు. కాని పేద వారు ముందుగా ఏవిధంగా డిపాజిట్టు చేయగలరు?

నెల్లూరుకు - కొత్తస్టుడియో

——

దువ్వూరు నారాయణరెడ్డిగారి ప్రయత్నము.

——

ఆంధ్రులకు స్టుడియోఅన్నది ఈనాటికి గతి లేదు. విశాఖపట్టణంలో ఆంధ్రస్టుడియో స్థాపన చ్చారు. మహలో పుట్టింది, పుబ్బలో గిట్టింది. మాడులక్షలు యిందుకు ఏట్లో వేశారు.

ద్వితీయ ప్రయత్నం మీర్జాపురంవారిది. "ఆంధ్రా హోలీవుడ్"లో మ్యాకివారి ధర్మమా అంటూ మీర్జాపురంవారి బంగళాయిందు కట్టించారు. కాని సుగంధకుసుమంగాదు, నిర్గంధకుసుమంగాదు, దుర్గంధకుసుమంగానే పరిణమించింది. ఆ మ్యానేజిమెంటు, ఆ ఏర్పాట్లు, ఆ బుగ్గి, అబగ్గి, అబ్బే! గబ్బుగొడుతుంది. పోనీ! ఆంధ్ర స్టుడియోఅని దాన్నిబట్టుకొనే మురిసిపోదామని అనుకునేలోపలనే జపాను వాడిధ్వానంవచ్చి స్టుడియో పీక్కుపోవాలసి వచ్చింది. ఇప్పుడు బెజవాడ యిందలి "కృష్ణవేణి"ప్రక్కలో నిర్మాణంజరుగుతున్నది. కాని సర్వలక్షణ సంపన్నంగా వుంటుందా? అది ఆంధ్రదేశానికి కంటకేగాని, బద్ధకులు మాస్కుకు సెంటవరకు దాన్ని ఆంధ్రస్టుడియో అనలేము. మొత్తానికి అక్కడైనాకూడా "కృష్ణవేణి" సంబంధం లభించడం అదృష్టమే!

ఇక నెల్లూరు పుణ్యమాఅంటూ ఒక కొత్త స్టుడియో నిర్మాణం జరిగేసూచనలు కనుపడుతున్నవి. ఆంధ్రదేశాన్నుండి ఫిలిం వ్యాపారగుండంలో ఆహుతిఅయిన లక్షల ధనరాసుల్లో ముఖ్యాతిక భాగం నెల్లూరునుండే తరలిపోయిందంటే నమ్మండి. అలాంటప్పుడు నెల్లూరుకో కి ప్రాధాన్యం ఈ ఫిలిం రంగంలో లేకపోవడం చాలా లోపం.

ఆలోపమే తీరస్తాంటాడు: మైకా భాగ్యవిధాత దువ్వూరు నారాయణరెడ్డిగారు. గూడూరుకు తూర్పు 18 మైళ్ళలో కోటవల్లకాలన నదీతీరాన 27 వేల అంకణాల విశాల రమ్యప్రదేశంలో స్టుడియో నిర్మాణం జరుగబోతున్నది. మొన్ననే కొన్ని కెమరాలు, పెద్దలైట్లు, మున్నగుపరికరాలు విశాఖలోకొన్నారుకూడా. వెనక చిత్రనళీయంలో డైరెక్టరుగావుండి ఫిలింరంగంలో బాలపల్లవ గ్రాసకమైన కళానుభవం సంపాదించిన "కవికోకిల" దువ్వూరు రామిరెడ్డి గారికి సర్వాధిపత్యం యివ్వబడింది.

అచిరకాలంలో పూర్ణత్వోద్ధతో, నవయువ్వనయగు స్టుడియో తయారు కానున్నదనే శుభవార్త చెప్పుతున్నాము. వివరాలు తర్వాత.

—చిత్రగుప్తుడు.

జమీందారీలక్రింద వృధాగా లక్షల కొలది యకరాలు సాగుకు లాయఖయైన భూములు వృధాగా పడియుండగా ఆ భూముల విషయమై యింతవరకు ప్రభుత్వం ఏమీ శ్రద్ధపుచ్చుకోవడంలేదు. వెంటనే ప్రభుత్వంవారు జమీందార్లతో సంప్రతించిగాని, ఆర్డినెన్సుద్వారాగాని, ఆట్టిభూములను శిస్తు మాఫీగా యిచ్చేట్టుచేసి ఆ రైతులకుకూడ యితర వసతులు కల్గించాలని కోరుతున్నాము.

ధరలు - పల్లెటూళ్లు

చక్కెర, అగ్గిపెట్టెలు ఈలాంటి వస్తువుల విషయమై ప్రభుత్వం నిర్ణయించిన ధరలు పల్లెల్లో అమలు జరగడంలేదని పల్లెటూళ్లనుండి వార్తలొస్తున్నవి. ఆ విషయమై అధికారులు తగు శ్రద్ధవహించాలని కోరుతున్నాము.

గాంధీ తత్వాలు

గాంధిగారు తనకు రాజాజీకి జరిగిన వివాదాలను గూర్చి తన అభిప్రాయం వ్రాస్తుకొను, ఇటువైన బహిరంగంగా వాదంలోకిదిగవద్దన్నారు. రాజాజీకూడ, గాంధిని వదలిపెట్టను, అంతరంగికంగానైనా వాదం అట్టుకోకమానను అని గాంధిగారి పేరం దిగ్గరకే కూర్చొని మాట్లాడ్లు మాటాడి వచ్చేలు, బూలాభాయి గాన్లవద్దకు వెళ్లాడు. తిరుగా గాంధిగారి వద్దకు వస్తారట. రాజకీయాలు అభిప్రాయ భేదం వస్తేమాత్రం - గాంధి విషయంమమ, రాజకీయ గురువు అంగీకరించగా వదలిపెడతాడా రాజాజీ.

*

సంస్థానాధీశులను గూర్చి పత్రికవిలేకరి "బ్రిటిషువాళ్లు యీ దేశంనుండి తొలగిపోయినప్పటికీ కూడా సంస్థానాధీశులు తమ హక్కులను నిల్పుకొని బ్రతుకుతూ కూర్చొనలేరు కన్పట్టున్నది. కావున స్వాధీన భారతవర్షంలో అట్టివారికి తావులేదని ప్రకటించడం అవసరం. వారిదిఱది మీరివరకే ఎక్కువ దాక్షిణ్యాన్ని చూపించారు." అని అడిగితే దానికి సమాధానంగా గాంధీగారిలా అన్నారు.

"మా అభిప్రాయం తప్పుకాదు. సంస్థానాధీశులు యే హక్కులమీద ఆధారపడ్డారో ఆ హక్కులే వారిని నాశనంచేసి తీరతవి. ప్రజాసేవవల్ల కలిగినట్టి హక్కులు మాత్రం చిరకాలం నిల్చివుంటవి. దాబుడంబంవల్ల ఏర్పడ్డ హంగులంతా చాలాభాగం అంతరించిపోతుంది" అని అన్నాడు.

వెనక గాంధిగారుఅడ్డుపడకుంటే యీపాటికి సంస్థానాల్లో ప్రజోద్యమాలే వారిని చక్కగా దారికి తెచ్చి వుండేవిగదా!

*

గాంధిగారు క్రొత్త వుద్యమాన్ని ప్రారంభించబోతున్నాడు. దాన్నిగూర్చి నెహ్రూ - ఆజాద్ గార్లతోటి కూడా యీమధ్య నాలుగురోజులు సంప్రతింపులు జరిగాయి. ఏకాభిప్రాయానికొచ్చినట్లున్నది. జూలై ప్రథమవారంలో వర్కింగు కమిటీ జర్గుతుందని, దానిలో చర్చిస్తారని తెలుస్తుంది.

గాంధిగారు హైదరాబాదుకే ఉత్తరం వ్రాశారట అందులో గాంధి - ఇర్విన్ ఒడంబడికలో ఉప్పువిషయాన్నిగూర్చి ఎంతవరకు వకాశాలు కలిగించారనీ, యుద్ధావసరాలకు లేవదీసేం కులుంబాలకు ప్రతిఫలంఇచ్చేవిషయంగూర్చినీ, బ్రిటిష్ వారిని ఈదేశం విడిచిపొమ్మనేదాన్ని గూర్చినీ, వున్నదని తెలుస్తున్నది. ఇవే గాంధిగారు ప్రారంభింపబోయే క్రొత్త వుద్యమంలోని విషయాలుగా వుంటవని అంటున్నారు.

*

బ్రిటిషువారు భారతదేశం వదలి వెళ్లాలని గాంధిగారుచెప్పే విషయాన్నిగూర్చి లండనులో, ఒక విలేఖరి సర్ స్టాఫర్డు క్రిప్సు గారిని దర్శించి అడుగగా "సామ్రాజ్య సంబంధముతైన కారణాలవల్ల బ్రిటిషువారు ఇండియాలో వుండకుగాని యుద్ధము జరుగుతున్న సమయంలో బ్రిటిషువారు ఇండియాను వదలిపోరు! అని సమాధానం చెప్పారు. దానిమీద నెహ్రూగారు యుద్ధసమయంలోనేగాదు తర్వాతకూడా ఇండియాను వదలిపోరని వ్యాఖ్యానించారు. అవును! 170 ఏండ్లనుండి వున్నవాళ్ళను ఒక్కసారి ఉన్నట్టుండి పొమ్మనడం ఏం న్యాయంగావుంటుందిచెప్పండి!

*

"వారిని ఇటనుంచి వెళ్లిపొమ్మనడమునే మా ప్రాస్ని మహాత్మాజీవ్యాఖ్యానిస్తూ అతివ్యక్తిగతంగాదనీ అధికారంనుండి విరమించవలెననీ, మిత్రభావంతో వుండవచ్చునని బ్రిటిషువారు నమ్మించిన తర్వాతగాని రష్యా, చైనాలకు భారతదేశం నిజమైనసహాయం చేయజాలదనీ చెప్పారు.

*

కడపటివార్తలు

మాజీ ఓరిస్సా ప్రధాని విశ్వనాధదాసుగారు ఆస్పత్రిలో ఉపవాసించినందుకు డిఫెన్సు ఆక్టు ప్రకారం చర్య తీసుకుంటున్నారట.

* * *

ఫార్వర్డుబ్లాకును అక్రమసంఘంగా ప్రకటించి, కార్యాలయాలను సోదాచేస్తూ, వ్యక్తులను అరెస్టు చేస్తున్నారు.

* * *

డిటేన్యూలను 138 మందిని విడుదలచేస్తారని ప్రకటించబడింది. మద్రాసు కుట్రకేసువారినికూడ యుద్ధన్నితప్ప తక్కినవారి నందరిని విడుదలచేస్తారు. బళ్లారి వారింతోకూడా విడుదల కావచ్చును.

* * *

యీలాంటి సందర్భంలో సందిగయ్యమీద నిషేధాజ్ఞకూడా తొలగించడం జరిగవద్దా?

* * *

మద్రాసు లెజిస్లేచర్ కాంగ్రెసుపార్టీ మీటింగు జూలై 11 తేదిన వుంటుందనివార్త.

* * *

రాజాజీ, జిన్నా గారితో 24 తేది $1\frac{1}{2}$ గంటసేపు బొంబాయిలో మాట్లాడినాడట. తిరుగా 25 తేది 5 గం॥ సేపు మాట్లాడి వాగ్ధాను పోరున్నాడు.

* * *

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మీటింగు జూలై 6 తేదీ వార్ధాలో జరుగుతుందట. దానిలో గాంధిగారి కొత్త వుద్యమాన్నిగూర్చి చర్చించవచ్చును.

——

ధరలు

మొలగొలుకులు		రు 65_69_0_0
కేసర్లు		65_67_0_0
ఈశ్వర్లు		63_0_0
వాడసన్నవరి		63_64_0_0
పెద్దసన్నలు		67_0_0
రాగులు		105_0_0
జొన్నలు		107_0_0
బంగారం	ఎవర 1 కి	రు 37_12_0
సవరబంగారం	సవరొత్తు	రు 30_8_0
వెండి	తులం 1 కి	రు 0_14_0

గాంధిగారి కొత్త ఉద్యమ ప్రధానం 'తెల్లవారిని పెట్టు మందు' అయినందున మనకు తెలియపోయిన్ని గాని పరదేశాలలో రాజకీయవేత్తలను కలవరపరుస్తున్నది.

★

చర్చిలుగూడా వెల్లుగార్ల సంభాషణల్లో కూడా ఇండియాలోని గాంధిగారి కొత్తఉద్యమ విషయాన్నిగూర్చి కూడ సంభాషిస్తారని విజయాజ్ఞలంటున్నారు.

*

గాంధి, నెహ్రూగార్లను అరెస్టు చేస్తారనే వదంతి, ముందు విదేశపత్రికావిలేఖరుల నోటనుండే వినొస్తున్నవి. కాని నిజానికి భారతసమస్యానికి పెట్టెలుకట్టగావుండే గాంధిగార్ని యీ కష్టసమయంలో రాజకీయదృష్టిగల ఏ ప్రభుత్వమైనా చేస్తుందా?

*

ఇంతకు చర్చిలుమంత్రి ఇంగ్లండుచేరినది ఏ నిర్ణయమూ తెలియదు.


——

రాజాజీగారు బొంబాయిలో తామకొట్టారు.

*

టోబ్రూక్ పతనానంతరం రోమెల్ సేనాని యీజిప్టుమీదకు భూమార్గంగుండా దాడి సాగిస్తున్నాడు. ఈజిప్టు పడమర సరిహద్దుకు సోలం, సిడిబ్రేమర్, స్థావరాలనుండి బ్రిటిషుసైన్యం వెనక్కు మరలించబడెను. తర్వాత బ్రిటిషు రక్షణస్థానం మెర్సామాత్రుగా ఏర్పాటుచేసుకున్నారు.

——



— విమర్శకుడు —

పల్లెలు - నాటకాలపిచ్చి:

పల్లెలకు ఒక్కొక్కప్పుడు ఒక్కొక్క శివం యెక్కుతూంటుంది. అంతా గొర్రెదాటు.

రెండుమూడు సంవత్సరాలప్పుడు పండరిభజన పిచ్చి రేగింది. ఏవూర చూచినా, ఏయింటిలో చూచినా అదే. ఈనాడు చూద్దామా ఎక్కడా కలికానికైనా కనపడదు.

దర్శిల్లాన సాయిబాబా పిచ్చి ఆవహించాగా వచ్చింది. ఏయింటా ఆపటమే, ఏపిల్లవాడి చొక్కామీద ఆబొమ్మ, ఏగోడమీద అబొమ్మడిద పోశటనే. ఆఖరుకు బొడ్డోరిపాళెంలో పెళ్లకూరు వారింట పెండ్లికి ముందు సాయిబాబా పాట మొక్కుబడితాలూకు వుత్సవం జరిగిన తరువాతే పెండ్లికథనడిచింది. దావూద్ సాయిబాబా కరికలను దా వ్రాసి అమ్ముతున్నాడు. గూడూరు నరిసింగరావుపేటలో సాయిబాబాపేరట దేవళంగూడా కట్టి నిత్యనైవేద్య దీపారాధనలు జరుగుతు వున్నవి. 33 కోట్ల దేవతలుండే భారతదేశానికి ఒక్క సాయిబాబా కేవలం అతిక్షమని కాదు, ఇదంతా గొర్రెదాటు, పిచ్చి, వేలంవెర్రి, అనేదానికే చెప్తున్నాను. అంతేగాని ఇది నిజమైన భక్తిగాదు, బద్దలుగాదు. సాయిబాబా శిష్యాగ్రణి శ్రీమాన్ రాజగోపాలాచారి వంటి భక్తోన్మాదులున్నారు వారిసంగతివేరు.

1942 సంవత్సరపు పోగ్రాము ఇక నాటకాలపిచ్చి. కావలి, నెల్లూరు, కోదూరు, పొట్లపూడి, కనుపర్తిపాడు, గూడూరు, పైదాపురం, పాదలకూరు, శెలూరు, కోట, ముత్తుకూరు, రాపూరు మున్నగు ప్రదేశాల్లో ఓయబ్బా! ఈనాటకాల గోల 'ఏమిచెప్పేదు కురువాధ'

యుద్ధఘండుధర్మాన ప్రారంభమైన నాటకాలు ఆ ఘండువిరమించుకున్నకర్వాతగూడా పల్లెలమీదబడి దోచుకుంటున్నవి. ఇందులో రెండు మార్గాలు. ఆ గ్రామమ్మలైన యువకులు విని ... కుకు నేవిఒకరకం, పైటనుండే నేండరోజు ... పల్లమ్మ, పుల్లమ్మను దెచ్చిఎగిరించేదివారొకరకం. మొదటిరకం, పల్లెల్లో నిరంతరం వినుకుతో మూలుగుతుండే రైతులకు కొంత వినోదంకలిగించవచ్చుగాని, రెండోరకం ఉపద్రవంగా పరిగణిస్తుంది. కావున రెండోరకం నాటకాలను పల్లెల్లో మేం ప్రోత్సహించలేము.

★

ఫిమ్మగ్రేడ్ కాలేజీపరుస్నం యీసంవత్సరానికి నున్న. వివరాలు తర్వాత.

★

గజపతినాయుడుగారికోర్టు దుత్తలూరు మకాంలో 17 తేది రాత్రి 10 గంటలవరకు జరిగింది. రామ! రామ!! ఆ దరిద్రపు పల్లెటూళ్ళో పరిశ్రమ, పార్టీలకు తిండి, దిబ్బదెట్లా స్వామీ!

★

రోడ్లలో ఉత్తరబస్ స్టాండుపద్దిఆడవాండ్లను ప్రత్యేకించిన పెద్దలో మగాళ్లుకూర్చొంటున్నారే పోలీసాయనా! నీ కళ్లకు కనిపించదా ఏమిటి?

★

సినాయకలో: — 27 తేది శాంతిఆర్టిస్ట్ వైవి. రావులు నటించిన ఆదినసావిత్రి.

★

గెలిట ట్రాన్స్ఫరని పేపర్లోవచ్చింది. వారో సంవత్సరం యిక్కడే వుండాలని దొగవారి ప్రయత్నమట.

ప్రభుత్వమా! పాపులారిటీ సంపాయించిన కొన్ని యీలాటి ఉద్యోగులను మార్చవద్దుమనూ, అందులో గెలిటొకను.

★

రాజాగారి హైస్కూలు 6 ఫారం విద్యార్థులు 282 కుగా 52 మాత్రం పరీక్షపాసారట. షేమ్.

★

నిన్న మున్సిపల్ మీటింగు ఎట్టకేలకు కోరం అయింది. లక్ష్మీ బోర్డు గోరిగారు.

★

28 తేది సా॥ కృష్ణరావుపంతుల సంతాపసభ టవున్‌హాలులో.

★

23 తేది సభలో పూర్యానిటీవుకున్నపై నిరసన తీర్మానంచేశారు. — —

పల్లెలు: (2వ పేజీ కొనవ)

బుచ్చి దౌర్జన్య సంశయం:

సి. టి. యార్ కొడుకును దిక్కులేని యీవాది పుత్రివాణ్ణి, పోలీసాయన కొడుకైనాసరే చెప్పుతో కొట్టవచ్చునని చట్టం మారిందని బుచ్చిలో వాడమ్మన్నారు. నిజమేనా, యీసాదుల పెలుసైన రాఘవయ్యగారూ!

యీవాదయ్యా నీవన్నా క్రిద్దలో కనుక్కోకుంటే ఎట్లా? — ఒక పేద.

పల్లెటూళ్ల సలహాలు:

ధరల కంట్రోలు: — చక్కెర 0-8-6 లు, నిప్పుపెట్టెలు 0-0-4½ లకు అమ్ముమన్నారు. ఈ ధరకు దొరకడంలేదు. ప్రభుత్వం డిపోలుపెట్టి అమ్మిస్తే బాగుంటుంది.

బస్సుల యిబ్బంది: — 10 మైళ్ల లోపువారిని దూరపు ప్రయాణీకులు లేకుంటే ఎక్కిస్తారు. ముందొచ్చి కూర్చొనున్నాసరే ఆఖరునిమిషంలో దూరప్రయాణీకులువస్తే వచ్చినట్లు దిగమంటారు. దీనికేంచెయ్యమంటారు సార్!

రైతుపంచాంగం: — జమీన్ రైతులో ప్రకటించే పంచాంగం మాకు పల్లెలకు చేరేటప్పటికి సగం దినాలు సుజన్త అయిపోతాయి. అందువల్ల, మరొకవారం ముందు పంచాంగంగూడా ప్రకటిస్తే మంచిది.

బస్సులలో బోర్డు: — కడప వగైరాచోట్ల బస్‌లోపల చార్జీలు చెల్లించే బోర్డులుంటవి, బస్‌కు ముందుప్రక్క బస్ ... ఎక్కడనుండి వచ్చేది ... బోర్డుమీద వుంటుంది. కాని వచ్చేప్రదేశం ... తెల్లక్రిందులుగాను, చేరే ప్రదేశంపేరు సాధారణంగాను వుంటుంది. అట్లా నెల్లూరుజిల్లాలోగూడా వుండాలని నా సలహా. ఎక్కడ బస్ చెడిపోతే అక్కడవరకు చార్జీ తీసుకునే వసతిగూడా కలిగించాలె.

కంబేపల్లి. — కారంశెట్టి వెంకటరంగయ్య.

—

విజ్ఞాపన.

డాంబిక మాటలచే పత్రికలందు ప్రకటనలజూచి భ్రమజెంది సకలమందులను కొని సేవించి దేహమును క్షీణింపజేసుకొనెదరు. అటువంటి మందు కాదు. యిది సత్యమైన మందు. అనేక గొప్ప వనమూలికలు, గొప్ప విలువగల భంబాలు దేశపు సామానులుతో తయారైనది.

"శక్తిబంద్"

అర్ధమండలమునకు సీసా 1కి 2-0-0 తపాలాచార్జి 0-8-0. ఎంతటి కామాతురులకు స్త్రీలను వైరము తృప్తిపరచును. చల్లదనమునిచ్చి, పక్షము గట్టిపరచి వరమునకు బలమున్న బోగశక్తినిచ్చి సంతానప్రాప్తి కలిగించును. శయ్యా పథ్యము గూడా లేదు. వి. పి. పంపబడును.

కె. వేణుగోపాలురాజు,
మత్తేరిమిట్ట, తపాపోష్టు, (నెల్లూరుజిల్లా)

నెల్లూరు జిల్లాబోర్డు ప్రకటన.

ఇందువల్ల యావన్మందికి తెలియజేయడమేమనగా:- కోవూరు గ్రామకాపురస్తులు శేటు సన్నపురెడ్డి రేమరెడ్డిగారు జిల్లాబోర్డునకు ప్యాక్టీనము చేసిన, యీక్రింది సెర్వేలు రాజులా భూములు పాడుబడివేయుకొను, పనివుల మిప్పుకొను వగైరా 1852 ఫసలీనుండి మూడు సంవత్సరముల కాలమునకు నెల్లూరు జిల్లాబోర్డు అధ్యక్షులవారి వల్లగాని, వారి అధికారము పొందిన వారివల్లగాని ఈక్రింద నిదిపారించిన తేదులలో సదరు గ్రామమునావడివద్ద యేలము వేయబడును. ఇతరవివరములు కావలసినవారు జిల్లాబోర్డు ఆఫీసునందు ఆఫీసుకాలములలో విచారించుకొనవచ్చును.

గ్రామం పేరు — భూముల పట్టి — యేలం తేది

(1) కోవూరు గ్రామం. — 6-7-42

పట్టా నెంబరు.	సర్వే నెంబరు.	విస్తీర్ణము.	
79	191	రూ 0.38 ట్లు	పుంజ కేతోపు
233	195	3.00	పుంజ తోటకూర దాసితోట.
64	572	0.38	నంజ పెట్టివాండ్లమాన్యం.
344	577	1.80	
	567	4.99	
	568	2.80	
	569	3.33	నంజ గడ్డగుంటచేను.
	570	3.71	
	571	3.10	
	585	6.20	
	కుల్లు	25.30 సెంట్లు	

(2) పాటూరు గ్రామం. — 7-7-42

280	159/1	రూ 3.33 పుంజ	కోట ముత్యాలరెడ్డితోట.
గ్రామ నరసు నెం. 34	722	0.37 నంజ	
		రూ 3.70 సె.	

(3) మినగల్లు గ్రామం. — 8-7-42

పట్టా నెంబరు.	సర్వే నెంబరు.	విస్తీర్ణము.	
1	180	8.00	
డిటో	266 బి.	1.90	
2	267 బి.	4.65	
10	169/1 బి., 170/1 బి., 172	2.80	పుంజ పసుపులేటి చలికేంద్ర రీతు.
36	178/1 బి.	8.65	
38	174/3, 175/3	11.54	
103	176/1 బి.	10.56	
	కుల్లు	రూ 48.00 సె.	

(4) ములుమూడి గ్రామం. — 9-7-1942

పట్టా నెంబరు.	సర్వే నెంబరు.	విస్తీర్ణము.	
55	80	0.83	పుంజ రేయిలిపెంటడి రీదు
436	[illegible]	1.22	డిటో చదమర పాలెం
[illegible]	[illegible]	1.50	డిటో కుచ్చక్క మిట్ట
108	250	0.56	డిటో పత్తి గుంటతోట
525	232	8.00	డిటో రెడ్డిమాన్యం
329	61, 62, 63 ఎ., 63 బి., 64, 65, 70	51.05	డిటో లంక పొలము
	207, 215	14.38	డిటో తోటలచేను.
	234, 233, 235 ఎ., 336	21.90	డిటో కుచ్చక్కమిట్ట
	253, 256	11.77	డిటో బ్రాహ్మణతోపు.
	254, 255, 266	20.22	డిటో కొత్తతోట.
	211 ఎ.	0.37	
	205 బి.	0.20	ఎ. సె.
	208 ఎ/3	1.99	7.97 నంజ బొమ్మలగుంట
	209 బి.	4.54	
	210 బి.	0.87	

నెల్లూరు జిల్లాబోర్డుఆఫీసు, 25-6-42 — వి. కోదండరామరెడ్డి, ప్రెసిడెంటు.

నెల్లూరు వస్టుగేర్లిడు కాలేజీ.

(3-వ పేజీ తరువాయి)

అంగీకరించారు

ఈతీర్మానమును అప్పటిరాజా గారి ప్రతినిధులందరూ వారి సమ్మతిని తెలియజేస్తూ, వారు సమ్మతించినట్లుగా మినిట్సులో చేవ్రాలు చేసినారు.

వడ్డీకూడా ఇవ్వలేదు.

(3) మూడవ వివాద సారాంశము:—

రు 50,000 లు ఎండోమెంటుమీద రాజాగారు 1932 వ సంవత్సరము నవంబరు నెలనుండి, కాలేజీ కమిటీవారికి వడ్డీ ఇచ్చియుండనందున ఆ వడ్డీ మూడు వడిసేలరూపాయలకు మించిన మొత్తమును ఇచ్చివేయవలసినదిగానున్నూ, ఆ మొత్తమే రాజా గారి పేర బ్యాంకులో రెండవ డిపాజిటుగా ఉన్నదనిన్నీ ఆవిషయము రాజీనామాలో నమోదు చేయవలసినదిగానున్నూ కమిటీవారు వేదాంతాచారిగారిని కోరారు. అందుకు జవాబుగా శ్రీ వేదాంతాచారిగారు ఇట్లు జవాబు చెప్పారు. "ఈవిషయము రాజీనామాలోనమోదు చేయుట రాజా గారి ప్రతిష్టకు భంగముగా ఉంటుంది ఈ మొత్తం త్వరలో చెల్లించివేస్తాము, రాజా గారితరపున నావద్ద ఒకజాబు తీసుకొని వచ్చాను" అని ఆచారిగారన్నారు. వారంతమారం చెప్పుతున్నారని కమిటీవారు వారిమాటకు సమ్మతించిరి. రాజీనామా కోర్టులో దాఖలు చేయుటకు ముందే 1932 వ సంవత్సరం నవంబరునుండి రావలసినవడ్డీ త్వరలో చెల్లించే ఏర్పాటు చేస్తానని వేదాంతాచారిగారు జాబు వ్రాసియిచ్చినారు. కాని ఆవడ్డీ వడిసేలా చిల్లర ఈ ఘడియవరకు చెల్లించియుండలేదు. యిది మళ్లీ కోర్టుకెక్కాలేమో దేముడా!

4, 6 ఆ కేసు తీర్మానం.

త్రికీనంది. రాజీనామా తర్వాత ముందుఅనుకున్న ప్రకారం కమిటీవారు 1940 సం॥రం డిసెంబరు నెలలో విధానము మార్పులకు స్పెషల్ మీటింగు చేశారు. సంఖ్యను పంద్రెండునుండి పదువాళ్లు చేశారు. ఇందులో రాజా గారికి వాళ్లస్థానాలిచ్చారు. లో అప్పీడ్ సంఖ్య అయిదునుండి మూడు చేశారు. పాతవిద్యార్థులసంఖ్య నాల్గునుంచి ఆరుచేశారు. ఈమార్పును 1941 సంవత్సరము ఫిబ్రవరి నెలలో రెండవ స్పెషల్ మీటింగులో ఖాయపరిచారు. పాతవిద్యార్థులసంఖ్య అయిదు ఎక్కించడం, రాజా గారిసంఖ్య నాల్గుచేయుడం, ఇది ఒకటే తీర్మానం. రెండుతీర్మానాలుకావు. ఈ తీర్మానం రాజా గారికి అప్పుడే తెలిపారు.

రాజాఆక్షేపణ లేదు.

ఈరెండు స్పెషల్ మీటింగులకు రాజా గారి ప్రతినిధులుండెను హాజరయ్యారు. వారి సమ్మతిని ప్రకటిస్తు,మినిట్సులో సంతకాలుగూడా చేసినారు వేదాంతాచారిగారికి తెలియకుండానే సంతకాలు చేశారా? పాతవిద్యార్థులకు ఆరుస్థానములు, రాజా గారికి నాల్గుస్థానములు యిచ్చుటలో రాజా గారి ప్రతినిధులు గూడ యేలాటి ఆక్షేపణ చేసియుండలేదు. అది 1940-1941 లో జరిగింది. ఈ మార్పును అప్పుడే శ్రీ రాజాగారికి కమిటీవారు తెలిపారు. వారు ఏమిన్నీ ఆక్షేపణచేసియుండలేదు. 1942-వ సం॥రం మే నెలవరకు యేలాటి ఆక్షేపణలేదు.

ఇద్దర్ని హెచ్చించారు.

సదరు మార్పు తీర్మానము ననుసరించి, శ్రీ రాజా గారు వారిద్దరుప్రతినిధులను (1) శ్రీ వేదాంతచారిగారినిన్నీ (2)శ్రీ యస్. పురుషోత్తంరావు గారినిన్నీ అప్పుడే నియమించారు. మార్పువిధానము కాలేజీ ఈయిద్దరికి కూడా నచ్చియే కాబట్టి, తర్వాత ఎన్నో మీటింగులుకొబట్టి, ఆ మీటింగులకు, శ్రీ వేదాంతాచారిగారు, ఇతర రాజా గారి ప్రతినిధులు, హాజరుఅవుతూనే ఉండినారు. వారెవ్వరు ఏలాటి ఆక్షేపణచేసియుండలేదు.

కాలేజీ వాగ్దానం

ఈ మార్పుకు దరిమిల్లాన, శ్రీ రాజా గారు ఈ స్థూలకు విచ్చేశారు. ఆ త్రిస్టులైన విద్యార్థులకు పారితోషికము లిచ్చినసభకు అగ్రాసనాధిపత్యమూ వహించారు. ఆసభలోనే కాలేజీ త్వరలో ఫస్టుగ్రేడు కాలేజీచేయవలెననే ఆశయమును శ్రీ రాజా గారు స్వంత నోటితో వెలిబుచ్చారు. అప్పుడుకూడా, నిర్మాణ మార్పు విషయమున వారి అసమ్మతిని సూచనరూపకముగానైన ఉచ్చరించలేదు. ఏ ప్రాణినోట యింతునూ గూర్చి ఆక్షేపణ వాక్యములు వెలువడలేదు 1942-వ సం॥రం మే నెల వరకు.

కాలేజీ ప్రయత్నం.

ఇక ఫస్టుగ్రేడు కాలేజీ చేయవలెనని ప్రయత్నము విషయంలో రెండు మాటలు చెప్పవలసియున్నది

రాజా గారు కాలేజీలో జరిగినసభలో అగ్రాసనాధిపతిగా నుడివిన వాక్యముల ననుసరించి, సెక్రటరీగారు 1941-వ సంవత్సరం మే నెలలో వారికి ఫస్టుగ్రేడు కాలేజీ స్కీమును తయారుచేసి పంపినారు. ఆస్కీము అప్పటినే వున్నది యింత వరకు నిద్రబోతు.

ఆచారి ప్రవేశం.

1942 సంవత్సరం మే నెల నాల్గవ తేదీ, యీ విషయమై ఆలోచించుటకు కమిటీ సమావేశమయ్యారు. శ్రీ వేదాంతాచారిగారు హాజరయి, మీటింగు వాయిదా వేయవలసినదిగానున్నూ, తాను ఈలోపల రాజా గారితో సంప్రతించవలెననిన్నీ చెప్పినారు. నిర్మాణమార్పులో తనకు ఆక్షేపణవుంటినట్లు అప్పట్లోగూడా వారు చెప్పియుండలేదు.

మీటింగు తే 16 కి వాయిదా వేయబడి, తిరుగా ఆచారిగారి కోర్కెమీదనే తే 19 దికి గూడా వాయిదా వేయబడినది.

ఆక్షేపణ.

19 తేదిన ఆచారిగారు కమిటీ పదువాళ్లస్థానములలో రాజా గారికి సగము, అనగా ఏడుస్థానము లివ్వవలెను. ఈమార్పు చేసినగాని రాజాగారు ఫస్టుగ్రేడు కాలేజీకి సమ్మతించుటకు వీలులేదు, అని చెప్పారు. ఈమార్పు చేస్తేనేగాని ద్రవ్యసహాయము ఏమాత్రం చేసేదిన్నీ, రాజాగారు చెప్పడానికి వీలులేదనికూడా, ఆచారిగారు చెప్పారు. అందుమీద కమిటీలోని ఇతరసభ్యులు యూనివర్సిటీవారికి అప్లికేషను అర్జీ దాఖలు చేసుటకు దానికి కాలం సమీపించుచున్నది, తమరిపుడు అర్జీ పెట్టుదాము, రాజా గారి కోర్కెను గురించి తర్వాత ఆలోచింతువచ్చును, అని చెప్పారు. విధానం రాజా గారి కోర్కెప్రకారం మార్చిందాకా, అర్జీ పెట్టడానికికూడా రాజా గారు ఒప్పుకోరు, అని ఆచార్లుగారు అన్నారు.

కాలేజీ తీర్మానం.

ఇది అక్రమంగాతోచి కమిటీ సభ్యులలో ఒక్కరగు శ్రీ యం. యస్. నరసింహారావుగారు అర్జీ పెట్టవలయునన్న తీర్మానాన్ని ఉపపాదించినారు. శ్రీ కె. వెంకటరత్నం నాయుడుగారు బలపరిచినారు. తమపరి, శ్రీ వేదాంతచారిగారు, ఇతర రాజా గారి ప్రతినిధులు వారిఅసమ్మతిని తెలుపుతు తక్షణమే మీటింగులోనుంచి వెళ్లిపోయినారు.

సమానంగా అనలేదు.

ఈ 19 తేది మీటింగులోకూడా, సంఖ్యలో సగము రాజా గారికి ఇవ్వవలెనని ఆచారిగారు అడిగినారేగాని, పాతవిద్యార్థులతో పాటు సమానంగా రాజా గారికి స్థానములివ్వమనిగాని, ఇదివరకు చేసిన నిర్మాణ మార్పులో రాజా గారికి ఆక్షేపణ ఉన్నదనిగాని తెలుపలేదు.

దర్శనానికి జాబు.

19 వ తేది మీటింగులో రాజా గారినిదర్శించి మాట్లాడేటందుకు ఒక ఉపసంఘం ఏర్పరిచారు. ఈ ఉపసంఘంలో ప్రెసిడెంటు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు, సెక్రటరీ శ్రీ రా. సా. సి. విశ్వనాథరావుగారు ట్రెజరరు యం. యస్. నరసింహారావు, శ్రీ కె. బాల దశరథరామిరెడ్డిగార్లు ఉన్నారు. ఈ ఉపసంఘం ఇతర దాతలనుకూడ దర్శించుటకున్నూ, ఫస్టుగ్రేడు చేయుటకు కావలసిన ఇతర కార్యములు చేయుటకున్నూ నియమింపబడినది. ఈ తీర్మానాన్ని, సెక్రటరీగారు రాజా గారికి పంపుతూ, ఇంటర్వ్యూ కోరినారు.

తిరస్కారం.

దర్శనం ఇచ్చుటకు నిరాకరించుచూ తే 25-5-42 దిన రాజా గారి హుజూర్ ఆఫీసరు ఆసి. ఒకే ఉత్తర్యేగ జవాబు ఇచ్చారు. కమిటీవారు (రెండుసంవత్సరముల క్రిందట) చేసిన తీర్మానము ప్రకారము పాత విద్యార్థులసంఖ్య నాల్గునుంచి ఆరుకు అక్రమముగా హెచ్చింపబడినదనిన్నీ, పాతవిద్యార్థులతోపాటు తన నామినీలసంఖ్య ఉండవలెనని ఉన్నదనిన్నీ, ఇందువల్ల రాజా గారికి అపకారము జరిగినదనిన్నీ, ఈ అపకారం కమిటీవారు సవరించేటంతవరకు దర్శనమిచ్చుటకు వీలులేదనిన్నీ మొదలగు అంశములు ఆ జాబులో వ్రాయబడినవి.

కమిషనర్ ఆహ్వానం.

తే 2-6-42 దిన వారియొక్క తీర్మానము శ్రీ వేదాంతచారిగారు మొదలగువారిఆమోదముతోనే అంగీకరింపబడ్డది! అది ఏమనగా— ఉపసంఘము వారు, కమిటీతరపున కమిషనర్ వారిని ఆహ్వానించవలెను, వారితో సంప్రతించి, వారు అడుగు ప్రశ్నలకు సమాధానము చెప్పవలెను. అని,

"ఆంధ్రప్రజ" శ్రేయాభిలాషి చెప్పడంలో, కమిషనర్ విషయమంతా "రహస్యం"గా జరిపినట్లుఅభిప్రాయపడ్డాము ఇందులో రహస్య మేమిటో పాఠకులే వూహించాలె.

కమిషనర్ సిఫారస్.

కమిషనర్ సభ్యులు ప్రతివారు ముక్తకంఠముతో ఫస్టుగ్రేడు చేయుమని సిండికేటువారికి సిఫారసు చేసినారు.

సిండికేటుకు నోటీసు.

సిండికేటుమీటింగు 13 తేదిన జరిగినది. ఆ ముందటి దినం శ్రీ రాజా గారు వైస్ చాన్సలరు గారికి రిజిష్టరునోటీసు ఇచ్చి అడ్డుకొనిరి. చేరికవచ్చిన పండును రాలకొట్టినారు. పండు ఇప్పుడు గాలిలో ఉంది. తిరుగా చేతులో పడుతుంది, దేవుడున్నాడు ఉంటే!

❊

50 వేల తప్పట్లు.

రు 50,000 లు యెండోమెంటు విషయము కొన్నితప్పట్లు నివేదించి ముగిస్తా.

(1) దాత రాజా గారి తాతగారు; సుమారు 40 సం॥ల క్రిందట జరిగినది.

(2) 1940-వ సం॥రం జిల్లాకోర్టు దావాలో నవుతీం రాజా గారు తాత గారిది దానం కాదని, వ స్వంతమని వాదించారు.

(3) ఇదివరలో చాలాకాలం క్రిందట రాజా గారి యాజమాన్యంక్రింద ముద్రింపబడిన వెంకటగిరి రాజులచరిత్రలో, యీ యాక్షైల రూపాయల సంస్థను యివ్వబడినదని వ్రాయబడి యున్నది.

(తరువాయి 7-వ పేజీలో)



డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు

పుష్టియున్నూ, బలమున్నూ

ఆరోగ్యము నిచ్చును.

యస్. కె. వేలు & సన్సు

(గడియారాలు - కంటిఅద్దాలు)

ఎలక్ట్రిక్ క్లాక్సు, గోడగడియారాలు, చేతిగడియారాలు, టేబిల్ మీద ఉంచుకునే మున్నగు అన్నిరకముల గడియారాలు, కంటి అద్దములు ఫ్రేములు అన్ని మావద్ద దొరుకును.

యస్. కె. వేలు అండ్ సన్సు,

ట్రంకురోడ్డు - నెల్లూరు.

నమ్మకమైన

నగల దుకాణం

నమ్మకము, త్వరగా యిచ్చుట, కొత్త రకాలు.

★ పేటికి ప్రసిద్ధికెక్కిన అంగడి ఏది?

గుండాల వెంకట

సుబ్బారెడ్డి & సన్స్

చిన్నబజారు :: నెల్లూరు.

(బ్రాంచి - ట్రంకురోడ్డు, నెల్లూరు)

కుష్ఠు బొల్లి : వగైరా

కుష్ఠు, బొల్లి, మేహవ్యాధులు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: కేటలాగు ఉచితం: బి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) ప్రొప్రయిటరు బి. వి. రెడ్డి, గోపాలపురం తూ॥ గో॥ జిల్లా

కాకర్ల కామాక్షయ్య గారి

పక్షవాత నివారిణి డిపో.

మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు)

పక్షవాతం, దుద్రవాతం, వచ్చు, తిమ్మెర్లు మొ॥ త్వరలో గ్యారంటీగ కుదుర్చును. కా॥ కాకర్ల కామాక్షయ్య గారి ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు. యింతకుమించినది ప్రపంచములో లేదు.

8 రోజులకు ఔషధముల సెట్ రూ. 6-0-0 ప్యాకింగు పోస్టేజి ప్రత్యేకము.

కాకర్ల వెంకటప్పయ్య,

నేటివ్ డాక్టర్, పక్షవాత స్పెషలిస్టు

183 కాకర్లవారివీధి, నెల్లూరు.

నెల్లూరు పస్టుగ్రేడు కాలేజీ

6-వ పేజీ తరువాయి

(4) వెంకటగిరి రాజాగారి కోర్కె మేరకు యూనివర్సిటీలెక్కలలో మొదటినుండి ఈద్రవ్యము ఎండౌమెంటుక్రింద నమోదుకాబడి యున్నది.

(5) ప్రస్తుతం రాజాగారి తండ్రిగారు, కమిటీకి ఇదివరలో ప్రాపిసరీనోటులో, ఈమొత్తము మీదవచ్చే వడ్డీని, కాలేజీకిమాత్రమే వినియోగింప వలసినట్లు సెలవిచ్చియున్నారు.

(6) జిల్లాకోర్టు రాజీనామా డిక్రీలో ఎప్పుడు వచ్చే వడ్డీ అప్పుడే కమిటీవారికి ఇవ్వవలసినట్లు స్పష్టముగా చెప్పబడి యుండినను, రాజాగారు సదరువడ్డీమొత్తంనుతానుతీసుకొనుచుకమిటీవారు యెన్నినాడులో వారికి, రిమైండర్లు చేసినను, డిక్రీమొదలుకొని, ఇంతవరకు ఒక రాగిదమ్మిడి కూడా రాజాగారు మ్యాలుకు చెల్లించియుండ లేదు. డిక్రీకిముందు 8 సంవత్సరములవడ్డీ రాజాగారు ఇంకను చెల్లించలేదనియూ, వేదాంతాచారిగారి జాబు వున్నదనియూ ఇదివరలో చెప్పబడియున్నది.

(7) రాజీనామా డిక్రీప్రకారం ట్రస్టీ రాజాగారు అయితే బెనిఫిసరీ కాలేజీ కమిటీవారు. ద్రవ్యమునిచ్చినవెండి వడ్డీకి కమిటీవారే స్వతంత్రాధికారులు. అట్టిసందర్భములలో కమిటీవారు కాలేజీకి వినియోగించ వలయునని చేసిన తీర్మానము చేయుటకు వారికి వాక్కులేదనియూ, వినియోగించే వాక్కుకూడా ట్రస్టీ రాజాగారిదేనియు చెప్పుట సమంజసముకాదు.

(8) కాలేజీకి మాత్రమే వినియోగించవలెనని చేసిన తీర్మానము ఈ క్రింది కారణముల వలన ఒప్పిదమగుచున్నది.

(అ) హైస్కూలు ఇతరద్రవ్య సహాయము లో అవసరములేకుండా జరుగుచున్నది. అంటే స్వయంపోషకంగా ఉన్నది. సెకండు గ్రేడు కాలేజీ పెట్టినప్పుడు ఆది స్వయంపోషక మగునంతవరకు లోటులను తాను భరించెదనని యూనివర్శిటివారికి రాజాగారు చెప్పియుండి యూ కొన్ని సంవత్సరముల లోటును వారు భరించలేదు. ఆ సంవత్సరములలో హైస్కూలులో మిగులు (సర్ప్లస్) ద్రవ్యము కాలేజీకి కమిటీవారు వినియోగించియున్నారు. హైస్కూలు స్వయంపోషకముగా ఉన్నదిగాన కాలేజీ ఫస్టు గ్రేడు పెట్టినతర్వాత కొన్ని సంవర్సరముల వరకు స్వయంపోషకంగావుండలేకపోవచ్చును. గాన కమిటీవారు వడ్డీని కాలేజీకి వినియోగింప తీర్మానించుటలో ఏలాటిఆక్రమముఅసమంజసము లేదు.

(ఆ) ఆంధ్రప్రజ "ప్రేయోభిలాషి" ద్రవ్యము సెకండుగ్రేడు కాలేజీకి వినియోగించవలెగాని, ఫస్టుగ్రేడు కాలేజీకి వినియోగించుకోట్లు అని చేసిన వ్యాఖ్యానము, వివర్శ లేకుండా ఖర్చు లతో త్రోసివేయదగినదేను. దీనికి ఆపీలుగాని, రివిజను గాని లేదు.

(ఇ) కమిటీవారి తీర్మానము రాజాగారి తండ్రిగారి జాబులోని కోర్కెలకు అనుగుణ్యముగా ఉన్నది.

చెప్పవలసినదంతయూ దాదాపుగా చెప్పివాను. ఆక్రమము ఎవ్వరిది? "వక్రమార్గము" త్రొక్కింది ఎవ్వరు? రాజాగారిని కమిటీవారు అవమానించారా? లేక కొందుమాట్లుదివ్వను నిరాకరించి రాజాగాకమిటీవారిని అవమానించారా? సామాన్యముగా ఒకరు మరిఒకరిని ఇంటర్వ్యూ కోరినప్పుడు, ఇంటర్వ్యూయిచ్చి, ఎదటివ్యక్తి చెప్పేది విని, సంప్రతించవలెనేగాని, ఇంటర్వ్యూనే నిరాకరించుట ధర్మవిరుద్ధము, ఆచార విరుద్ధము.

వార్తలు

రూపాయకు 16 అణాల ఆంధ్రుడు మంత్రిపదవి, గాంధీటోపీ గవర్నరుపదవి, లండన్‌లో ఇండియామంత్రికి సలహాదారుపదవీ, చినరష్యాయి కాన్సిల్లో సభ్యత్వపదవీ వహించిన ఈడ్పు సింటి రాఘవేంద్రరావుగారు 15 వేది స్వర్గ రాజ్యానికి ప్రయాణమైనాడు. ఆంధ్రులారా! మీ యన్నకు రెండుబొట్లు అశ్రులీర్పుణం పడలండి.

♦

కాంగ్రెస్ శాసనసభాపక్షాన్ని సమూలేశవరచమని పట్టేలుకాటు రాజాజీకి శాకీదు యిచ్చాడట. ఆ శాకీదుతో నే పట్టేలుఇంట్లో పప్పా వేశాడు రాజాజీ.

♦

బియ్యము, వడ్లు, యితరరాష్ట్రాలకు ఎగుమతిని నిషేధించలేదు కాని లైసెన్సుమూలంగా వ్యాపారాన్ని కట్టుదిట్టం చెయ్యాలమకున్నారు. శిమణుగులకు సైన ఎగుమతిచెయ్యాలంటే లైసెన్సు కావాలె.

♦

హైకోర్టు 24 కి-42 మండి మద్రాసులోశ్యామగరాయనగరువందు తెరువ బడింది.

♦

మన కి-వ జార్జిరాజుగారి సోదరుడు డ్యూకాఫ్ గ్లస్టర్ గారు హిందూదేశంవచ్చి సందరిస్తున్నారు. 21 వేది మద్రాసుగూడ వచ్చిరి.

♦

మాజీమంత్రి విశ్వనాధదాసుగారు పర్లాకిమిడి రాజ్యంలో ఉపద్యాపాలివ్వరాదని ఒరిస్సా ప్రభుత్వం 144 సెక్షన్ ఉత్తర్వుజారీచేసింది.

♦

కాంగ్రెసు సభ్యుడుగా చేరడానికి ఆఖరు గడువు జూన్ 30 వేది.

ఇండ్ల దహనం.

గుంటూరుజిల్లా నిడుబ్రోలులో 12 వేది 250 యిండ్లు కాలినవట. 40, 50 వేలు నష్టం.

★

గుంటూరుజిల్లా ధట్టిప్రోలులో 12 వేది 450 యిండ్లు కాలినవి. లక్షం నష్టం.

★

కడపజిల్లా కొత్తపేటలో 18 వేది 200 యిండ్లు, 18 సం॥ యువతి, 6 సం॥ శిశువు కాలిపోయెను. 50 వేలు నష్టం.

★

విశాఖజిల్లా తలతంపరగ్రామంలో 10 వేదిన 150 యిండ్లు కాలినవి. 15 వేలు నష్టం.

★

బెజవాడలో 14 వేది 50 యిండ్లు కాలినవి. 10 వేలు నష్టం.

★

పశ్చిమగోదావరిజిల్లా రావిపాడులో 11 వేదిని 47 యిండ్లు కాలినవి. 50 వేలు నష్టం.

కావున "కేసరి" లోని వ్రాతలు పాతవిద్యార్థివో, పుట్టపాతి విద్యార్థివో! పాఠకులే నిర్ణయించాలి.

—మరొక పాతవిద్యార్థి.

జమీ ర్యైతు పత్రిక

సంవత్సరం చందా రు 4—0—0

అర్ధ సంవత్సరానికి 2—4—0

డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి

బెజవాడ (లేక) రాజమండ్రి.

వారి ఔషధములును, గర్భంధములును, అనుభూత ఔషధములును, లోకప్రసిద్ధములు. కావలసినవారు వారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును. మరియు వారిస్టాకిస్టుల అందరివద్దనుకూడ లభింపగలవు.

కేరళవిలాస్

ట్రంకురోడ్డు — నెల్లూరు.

కొరకాలంలో వుండిన కేరళవిలాస్ మిటిమీ హోటలు ట్రంకురోడ్డులోని సౌందర్య మహాలంలోకి మారింది. నెల్లూరులో బ్రాహ్మణేతరులకు అన్ని సౌకర్యాలు కూర్చే హోటలిదొక్కటే. ఇందు కాఫీ, ఫలహారాలు, భోజనం, వేడినీళ్లస్నానం, విడిదెకు గదులు అన్నివసతులున్నవి. తాము నెల్లూరువస్తే మాహోటలుకు తప్పక వచ్చి మమ్మ ప్రోత్సహించండి.

విధేయుడు,

వి. నారాయణ నాయుర్, ప్రొప్రయిటరు.





నకిలి మందులనుచూచి మోసపోకుడు

అమృతాంజనము

అన్నినొప్పులను నిర్మూలించుటయందు

40 సంవత్సరములుగా ప్రఖ్యాతి గాంచిన

దివ్యామృతము

అమృతాంజన్ లిమిటెడ్: బొంబాయి, మద్రాసు, కలకత్తా.



మునిపుంగవుని మహామహిమ.

రు 5000 బహుమతి

24 ఘంటలలో మీరు యౌవనులు కావచ్చును.

"గోల్డ్‌కాపిల్స్" అత్యద్భుతమైన శాస్త్రపరిశోధన. దీనిని సేవింప మొదలుపెట్టిన 24 గంటలలోనే 15 సం॥ల చిన్నవారును మరు ఆశ్చర్యమును కలిగించును. దేహకార్శ్యము, శక్తి ఏర్పడును. నీరసము, జ్ఞాపకశక్తి తిన్నట్ట, నిద్రపట్టకుండుట, మానసిక శారీరకబలహీనత మున్నగువాటివలన బాధపడుచు వీరు మీకు త్రొత్త ఆశవున్నది. ప్రసిద్ధిగాంచిన యీమందు మీకు యౌవన పటుత్వమునిచ్చును. దీని అద్భుత ప్రభావమును ప్రిట్టర్లండులో మొక్కలపైనను, చెట్లపైనను వాడిచూచిరి. వాడినఆకులు నూడ మళ్లీ మానూలురంగునుపచ్చినవి. దీనిని సేవించిన ముఖలావణ్యము ఆవయవసౌష్టవము నూటికి నూరు కెట్లధికమగును. వెంటనే "గోల్డ్‌కాపిల్స్" సేవింప మొదలిడుడు మందు సేవించుటకు ముందు మీ తూనిక చూచి తర్వాత వాగ్దానాళి లేదా గమనించండి.

హెచ్చరిక:— మా అద్భుతపరిశోధనలో ప్రభావములేదని బుజాలు చేరుచు యెవరికైనను రు 5000 లు రొక్కము బహుమతి యొసంగబడును. స్త్రీ పురుషులకేమి విభ్రంభించుటకు యింతకంటె వేరెన్నివేలేవు.

30 దివాలు సీసా 5—0—0

15 దివాలు ,, 3—0—0

డా॥ ఎ. సాంబమూర్తి, చికాకోలు.

మూలవ్యాధులు భగందరాల స్పెషలిస్టు

అన్నివిధాల మూలవ్యాధులు, భగందరాలు, ఎన్నిసంవత్సరాలనుండి ఉన్నాసరే ఏలాటి చిక్కిత్సల్లో ఉన్నాసరే, అపరేషన్ లేకుండా 15 రోజులలో గ్యారంటీగా నివ్రి చేయబడును.

డాక్టరు ధనంజయనాయుడు,

81 శివరంవారివీధి, బోస్టాఫీసుపక్క, నెల్లూరు.

వెంకటగిరి ఘోరాలు

కస్పారైతులస్థితి మరింత అధ్వాన్నంగావుంది. చెర్లో నీళ్లున్నా పైరువేసుకునే అధికారంలేదు. ఎమిటనారుకు ఉత్తర్వుయిచ్చి సాగుకాబొయ్యే టప్పుడు చెర్వుతాళాలు బిగించారు. ఎట్లా ఏడ్చేదిరా దేముడా! యీ ఎస్టేటు చేతులలో?

వెంకటగిరి కస్పాచెరువుక్రింద రైతులు:- కొన్ని సంవత్సరములనాడు, ఎస్టేటువారు రైతులను నానాయిబ్బందులుపెట్టి, వారిలోవారికి పార్టీలు కల్గించిపలుకష్టములపాల్ జేసినందున ప్రథమకారు ఫలించినతర్వాత రెండవకారుకు నీళ్లు మిగిలిన తూముల పట్టుఅంతయూ సాగుఅయినను, లేక యే ఒక్క పట్టుఅయినను సాగు ఆగునని తోచినయెడల జమీందారుని ఉత్తర్వులేనిదే, సాగుచేయుమని వ్రాసియిచ్చియుండిరి. ఇట్టి నిర్బంధమునకు కారణమునట్టు వెంబడే ఎస్టేటువారిది లంగర్ ఖానా తోటఅను వనము ఒకటియున్నది. దీనిలో మామిడి, చేమ, కిచ్చిలి, పనస, కొన్నిపూలచెట్లు యున్నవి. అన్నియూ ముదురు చెట్లు. ఈతోటకుగాను నీళ్లు కావలసినచో ఈచెరువునీరు పారించుకొనవ అవసరంలేదు. తోటలో రెండుకపిలభావులు, ఒక గొప్పకోనేరు యున్నవి. నీళ్లు తోడుకొనుటకు ఒకమిషన్ కూడ పెట్టియున్నారు. వీటిఆధారముతో తోటఅంతయూ పండించుకొనవచ్చును. కాని ప్రస్తుతపు పాలకుల ఉద్దేశము రైతులను ఎన్నివిధము చేతనైనను ఇబ్బందిపెట్టడంకంటె మరొకటిలేదు. నా ఇరువదియేండ్ల అనుభవములో ఏగ్రామ రైతులుగూడ బాగుపడినదిలేదు. యిది యిట్లుండ ఎస్టేటు యొక్కయూ, వారి తాబేదారుల యొక్కయూ బాధలకు తాళలేక ఎన్నియో సంసారములు నెత్తిన గొంగడివేసుకొని, దేముడాఅని ఏడుస్తూ వెళ్లినవి. వెళ్లుచున్నవి. వెంకటగిరి కస్పారైతులు చాలకాలముగా ఓర్చుకొని వారిలో వారికి ఐకమత్యతలేక అగ్నిపర్వతమువలె లోలోన కుమిలిపోతున్నారు.

ఈచెరువుక్రింద ప్రథమసాగు పూర్తికాగానే అర్థసెన్ట్యుకుపైగా నీరు యుండినది. రైతులు జమీందారునితో సాగుబడికిగాను ముందుజేసిన అర్జీకిపు పనివలన నీరు పారించుకొనుటకు ఉత్తర్వు అడిగిరి. ఇంజనీయర్ మొదలు ఎనిమిది ఆఫీసులు తిరగావిచారకు రెండుమాసములు తనిఖీ జరిగినది. తర్వాత ఒక్కమాసమునకు తైననారు జేసికొనండి అని ఉత్తర్వు వచ్చినది. అప్పటికి నీళ్లన్నియూ పట్టుకొనినవి. నాటుకొనిన తర్వాత వర్షాధారముచేతనైన పండుతుంది కదా అను ఆశ్చర్యంతో ఏములో ఈకష్టకాలములో రైతు అంబలికైన ఒక్కపూటకు తాగి బిడ్డల పోషించుకొనవచ్చునని రైతునారు పోసిరి. ఎట్లనో నాటుకు ఎదిగినది. ఇట్టిసమయములో నీళ్లు బంద్ చేయవలసినట్లు ఉత్తర్వు వచ్చినది. తూముల కన్నిటికిని రంగాచారి తాళములు బిగించిరి. తాళమూతపినీరు పెట్టుకొనినవారిపై క్రిమినల్ చర్య తీసికొంటామని తిరిగి ఉత్తర్వు అయినది. దేవుడు ఉన్నాడో లేడో! పాలకులమాట విని చేసిన కష్టము, శ్రమ, వృథాపోవలసినదేనా? ఇక ఈరైతులకు దిక్కులేదా? గొర్రెలను కసాయివానికి ఒప్పగించినట్లు రైతులను జమీందార్లకు ఒప్పగించిన ప్రభుత్వము ఈ రైతులను రక్షించలేదా? ఎన్నాళ్లకని ఈ బాధలు పడగలరు? పాలిం కొంతమంది రైతులు నీరు పెట్ర ఆలకించుటెవ్వరు.

లేక వారుఅమ్ముకొనుచున్నారు. ఆచరణ సాధ్యం కాని ఎస్టేటుల్యాండువార్టు ప్రొసీజరులవల్ల ఏమి లాభంలేదు. వచ్చిన వరుమానాలను భోగలాలసత్వాలక్రింద ఖర్చుచేసి నీటివనరులు వగైరాలను రిపేరీ చేయక, పరిపాలనలో సమర్థతలేక భాగ్యతగల దివానులేక, సకల విధముల రైతులను హింసించుచున్న ఈ జమీన్ నే గాకుండా మొత్తం మీద అన్ని జమీన్‌లు ఇట్టి అధ్వాన్నపు స్థితిలో యున్నందున ఈలాటి ఉపద్రవ పరిస్థితులలోనైన ప్రభుత్వము కల్పించుకొని ఆర్డినెన్సుద్వారా అన్నిటిని చేతికి తీసికొని ఆయా కలెక్టర్ల క్రింద పెట్టి పరిపాలిస్తూ శిస్తులు తాత్కాలికంగానైనా సగానికిసగం తగ్గించి చెరువులు వగైరాలు ప్రభుత్వమే రిపేరుచేయించి పశుగ్రాసం విషయంలో తగు సదుపాయాలు గల్గించి బంజరుగా పడియున్న భూములకు శిస్తు మాఫీగా రైతులకిచ్చి, రైత్వారీమాదిరి తక్కావీఋణాలిప్పించి జమీందారీల్లోగూడ హెచ్చుపంటలు పండించడానికి ప్రోత్సాహమిస్తూరని ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

చీర్ల గురునాథం,
కార్యదర్శి,
నె. జి జ. రై. సంఘం.

వెంకటగిరిటవున్
21-6-1942.

పచ్చిఎరువుకు శిస్తా?

పిడూర్లో పిల్లిపెసర చల్లుకుంటే శిస్తు చార్జిజేశారు.

ప్రపంచంలో నీ వింతలు - వినోదాలు చూడవలెనన్నా, ఏ ఘోరాలు - అక్రమాలు చూడవలెనన్నా, వెంకటగిరి ఎస్టేట్లోనే చూడవచ్చు.

పెనక యెరువుకోసరం వేసే పిల్లిపెసర వగైరాలకు శిస్తు చార్జి వేయడంలేదని హామీయిచ్చారు.

ఇప్పుడో పీడూర్లో మాగాణిలో పిల్లిపెసర వేస్తే శిస్తు చార్జిచేసి రుంపదంపుతున్నారు. గవర్నమెంటులో కూడా శిస్తు మాఫీగానేవుంది. ఈలాటి పైరకు.

"అంధేర దర్బార్ - సిత్తల్ రాదగావాలా!!"
ఎవర్ని అడిగేది? ఎవరు జవాబుచెప్పేది?

"పన్ను దండే కేంకర్ల నడిగితే
తన్నా వస్తారూ"

—ఒక రైతు.

నెల్లూరుజిల్లా రైతుసంఘ యెన్నికలు

నియోజకవర్గాలు ప్రకటించుట	19-6-62
నామినేషన్లు ఆఖరుదినం	30-6-42
పరిశీలన (ఆక్షేపణలు)	1-7-42
ఉపసంహరణ	2-7-42
సరియైన లిస్టులు ప్రకటించుట	3-7-42
ఎన్నికలు	12-7-42
నూతన కార్యవర్గ ఎన్నికలు	19-7-42

—వి. అప్పనాచార్యులు,
ఎన్నికల కార్యదర్శి.

పాకీస్థాన్ పిచ్చి రషియాలో లేదు.

—వెన్నెలకంటి రాఘవయ్య.

ప్రపంచంలో ఉండే మహమ్మదీయులసంఖ్య 1939 వరకు 25 కోట్లు. 1940 సెన్సను ప్రకారం ఇండియావారుకూడ కలిస్తే 30 కోట్లమంది. రషియాలోని మహమ్మదీయుల సంఖ్య 4 కోట్లకు పైమాటే.

మనదేశంలోని కమ్యూనిస్టుపార్టీవారు కాంగ్రెసు మంచినీళ్లు త్రాగమంటే వీరు ఉప్పునీరు త్రాగవలసిందనే పిడివాదాన్ని మొదటనుండి అవలంబిస్తున్నారు. కాంగ్రెసుకు తిరగబడ్డవారికందరికీ జంఝం వేసే బ్రహ్మరథం పట్టుతారు.

ఆ ముందుగానైనను తమ్మకాన్పు గంటలకు ఎత్తిన రాజగోపాలాచార్యులగోవిందా యివ్వకు జరిగేని ప్రజలయొద్దను ఆతే 'నినాదము' (వారు చెప్పే మాటలవాక్యాలకు స్లోగన్లని పేరు. స్లోగన్లకు వారి తెలుగుకర్తలుగా నినాదాలని) కూడా అమూల్యంలోని కట్టే.

హిందూదేశంలో రాజాజీచెప్పే పాకీస్థాన్ వాదముతో ఏకీభవిస్తున్నామని వీరు తీర్మానాలు చేయుచున్నారు. వీరి సిద్ధాంతాలకు మూలకందమైన రషియాలో ఈమాటవినబడదు.

రషియాలో అజర్ బెయిజాన్ (మంచిపాద్యోమట్టిగలభూమి అని అర్థము. కిరసనాయిలుగనులు ఎక్కువైనందున మట్టికూడ మండుతుందని) టర్కుమేనియా, ఉజ్ బెకిస్థాన్, కాజక్ స్థాన్, కిర్ ఘుజియా, తాతారియా, బాష్కీరియా, తాజిక్ స్థాన్ అనే మహమ్మదీయప్రాంతములు సోవియటు యూనియన్‌లో ఉన్నవి. సోవియటు యూనియన్ అంటే కొన్ని స్వతంత్రరాష్ట్రములు కలిసిన సంఘమని పేరు. ప్రతిరాష్ట్రానికి అనేక విషయాలలో స్వతంత్రమున్నది కాని యూనియన్‌ను ధిక్కరించి ఒక రాష్ట్రము జర్మనీతో, మరొక రాష్ట్రము జపాన్‌తో, మూడో రాష్ట్రం అమెరికాతో సంధిచేసుకొనుటకు వీలున్నదికాదు. ఇండియాలో జిన్నా కోరేది ఇట్టిపరిపూర్ణ ఉలిపికట్టె స్వాతంత్రం. దీన్నే మన కమ్యూనిస్టులు అంగీకరించవచ్చునని సిఫారసు చేస్తుంటేది.

సొవియాట్యాంగ నిబంధనలో 124 వ సెక్షన్ ప్రకారం ఏమతమును వారు అనుసరించవచ్చు ఇంటిలో బోధ చేసుకోవచ్చు. మసీదులకు పోవచ్చు. మన్నులన్, పియ్యాలనీ అక్కడా తెగలున్నారు. తాషా అనే పట్టణం వీరికి ముఖ్యస్థానం. వారి మతగురువు ముల్లా అబ్దుల్ రహిమాన్ రస్సులేవ్ ఇప్పటనే కాపురం.

రషియా యూనియన్‌లో 1312 మసీదులు, 8052 మతసంబంధ మల్లాలు, 282 క్లబ్‌లు, 528 క్షమాకాలు ఉన్నారు. 7407 గ్రంథాలయములు 8442 క్లబ్బులు 53 ప్రదర్శనశాలలు మహమ్మదీయ భూములో ఉన్నవి. టర్కుమాన్ ప్రాంతీయ రాష్ట్రములో మాటకి

		పురుషులు	స్త్రీలు
1926 లో	చదువుకొన్నవారు	18.5	7.7
1936 లో	,,	73 3	60 6

వీరి మాతృభాషలలో శేకవ్య శెర్పెదరు. ప్రత్యేక విశ్వవిద్యాలయాలున్నవి.

ప్రభుత్వ భాష అందరికి రషియన్ లేక ఆయా రాష్ట్రీయ మాతృభాష. ఏరాష్ట్రంలో ఉండే మహమ్మదీయులు ఆ రాష్ట్రప్రభుత్వానికి లోబడియుండవలెను. అన్నిరాష్ట్రాలకు ఒకే యూనియన్. జిన్నా, ఆజాద్లు కోరేది రెండుయూనియన్‌లు. రెండు సేనలు. రెండు గవర్నమెంట్లు. రెండు మార్గాలు. ఈ వాదానికి పునాది రెండుమతాలో, రెండు జాతులని, రెండు నాగరికతలని, ఇవి కలియుటకు వీలులేదని, అవసరమైతే ఒకరిపై మరొకరు యుద్ధాన్ని ప్రకటించుకొనుటకు వీలుండవలెనని. స్వతంత్రరాష్ట్రాలు కలుసుకొన్న యూనియన్‌లు అమెరికాలో, ఆఫ్రికాలో, ఆసియాలో, చీనాలో, స్విట్జర్లాండులో, ఇంకా కొన్ని దేశాలలో ఉన్నవికాని జిన్నా, ఆజాద్లు, ఇండియా కమ్యూనిస్టులు కోరేవస్థతి ఎక్కడను లేదు.

మహమ్మదీయ ప్రధానమంత్రులు హక్కు, సికందర్, అల్లాబక్షులే పాకీస్థాన్ వద్దంటూ ఉంటే రాజగోపాలాచార్లకెందుకు ఈ ఆరుద్రా?

వింతలు - వినోదాలు.

135 ఏళ్ల మనిషి:—ఒక మహమ్మదీయవ్యక్తి తన 135 వ ఏట 10-6-42 తేదీన అహమ్మదాబాదులో చనిపోయినాడు. 1857 సం॥ సిపాయి తిరుగుబాటునాటికే 50 సం॥ వయస్సట.

ఈవార్త 40 వేల సంవత్సరాలు తపస్సుచేసిన ఋషులుగల ప్రాచీన భారతదేశానికి చిత్రంకాదు గాని, 23 సం॥ల సగటుజీవితంగల ఈనాటి భారతదేశానికి చిత్రమే!

*

తూర్పుగోదావరిజిల్లా కపిలేశ్వరపురంలో ఒక రైతు తాలూకూ ఒకయకరం భూమి అందంగా పల్లెనో ప్రక్కభూమి మట్టాన్నుండి క్రిందికి క్రుంగిందట. దివానికి అట్లే 1, 2 అంగుళాల పంటలు కుంగుతున్నవట. భూమిలోనుంచి రెబ్బరొళ్ల ధ్వనులు వినబడు తున్నాయట.

అక్షరాల్య మాయావులు పారింగాలేమి లోవ్యడంలేదుగదా కొంపదీసి!!

శ్రీ

కేశవరాం&కో

376 ట్రంకురోడ్డు :: నెల్లూరు.

క్రొత్తరకం ప్రింటెడ్ వాయిల్ చీరెలు, సరిగె పట్టుచీరెలు, రవికె గుడ్డలు, షర్టు గుడ్డలు, ధోవతులు, యింకా రెడిమేడ్ దుస్తులు, దోమతెరలు, అన్ని రకముల గుడ్డలు మావద్ద సరసంగా విక్రయించబడును. మాకంపెనీ నేరుగా మిలునుండి మద్రాసులో పొందును.

Head Office:-**Esplanade Road, MADRAS.**

Printer, Publisher, Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, 168 Danduvari St, Nellore